


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 18 సంచిక : 10 | 24-02-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00





## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

జమ్మూకశ్మీర్ లోని కిస్ట్‌వార్ జిల్లా లో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి. మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి.

వార్త 2లో



## మాజీ రైల్వే మంత్రి ముకుల్ రాయ్ మృతి

మాజీ రైల్వే మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు ముకుల్ రాయ్ మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున 1:30 గంటలకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. రాయ్ మతిమరుపు వ్యాధితో బాధపడుతున్నారు. అనేక అనారోగ్యాలతో బాధపడుతున్న రాయ్ కొన్ని రోజుల క్రితం కోమాలో ఉన్నారు. మృతదేహాన్ని ఆయన నివాసానికి తీసుకెళ్లి, అంత్యక్రియలు నిర్వహించారు.

వార్త 2లో



## వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు.

వార్త 2లో

# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

- రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి
- దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం
- డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటీ సిఎం భట్టి







రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు.

వార్త 3లో

## బాల్క సుమన్‌కు పరామర్శ

**మాజీమంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్‌ల భేటీ**

**బెయిల్ పిటిషన్‌పై వాదనలు నేటికి వాయిదా**

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని, జైలులో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు.



వార్త 2లో

## జాతరలో అమానుష ఘటన

**చర్యలు తీసుకోవాలని డిజిపికి ఫిర్యాదు**

హైదరాబాద్,

కుమ్మేరా జాతరలో అమానుష ఘటనపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలోకి వెళ్లి డీజీపీ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.



కాంగ్రెస్ అగ్రకులానికి చెందిన నాయకుడు రజక కులానికి చెందిన రెండు నెలల పసికందును తన్ని చంపిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు వెలికితీయాలని , బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, ఉపేందర్ చారి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, నేతలు తదితరులున్నారు.

## కామారెడ్డిలో తగ్గని ఉద్రిక్తత

ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి అస్వస్థత పరీక్షించిన వైద్యులు..రెస్ట్ తీసుకోవాలని సూచన



వార్త 2లో

## గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

- ప్రాజెక్ట్ ఆలస్యానికి అదే కారణం
- సచివాలయంలో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్,పొన్నం

అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల గౌరవెల్లి ప్రాజెక్టు..ఆలస్యం అవుతుందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

2 లో..





## రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

వార్త 2లో

# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు జైషే ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, అక్షరకలం ప్రతినిధి**

జమ్మూకశ్మీర్ లోని కిస్త్‌వార్ జిల్లా లో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి. మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి. భద్రతాబలగాలు లొంగిపోవాలని హెచ్చరించగా.. తొలుత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఆ ఇంట్లో దాగి ఉన్న ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో కరుడుగట్టిన ఉగ్రవాది, జేఈఎం కమాండర్ సైఫుల్లా కూడా ఉన్నట్టు అనుమానిస్తున్నారు.

# మాజీ రైల్వేమంత్రి ముకుల్ రాయ్ మృతి

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

మాజీ రైల్వే మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు ముకుల్ రాయ్ మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున 1:30 గంటలకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. రాయ్ మతిమరుపు వ్యాధితో బాధపడుతున్నారు. అనేక అనారోగ్యాలతో బాధపడుతున్న రాయ్ కొన్ని రోజుల క్రితం కోమాలో ఉన్నారు. మృతదేహాన్ని ఆయన నివాసానికి తీసుకెళ్లి, అంత్యక్రియలు నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా ముకుల్ రాయ్ ఆసుపత్రిలో, ఆయన నివాసంలో చికిత్స పొందుతున్నారు. తెలిసిన ముఖాలను కూడా ఆయన గుర్తించే సామర్థ్యాన్ని కోల్పోయారు. ఆయన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సన్నిహితుడు. ఆయన 2017లో బిజెపిలో చేరారు. ముకుల్ రాజీనామా తర్వాత, తృణమూల్ నుండి అనేక ఫిరాయింపులు జరిగాయి.

# వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

### గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు





**యాదగిరిగుట్ట, అక్షరకలం ప్రతినిధి**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణెళి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌కు పరామర్శ

### మాజీమంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్‌ల భేటీ

### బెయిల్ పిటిషన్‌పై వాదనలు నేటికి వాయిదా

**ఆదిలాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని, జైలులో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 14 మంది గెలిచినా మంత్రి వివేక్ అధికార దౌర్జన్యంతో ఎన్నికలను నిలిపివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి బీఆర్ఎస్ నాయకులపైనే కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. సుమన్ పై ఉన్న పాత కేసులు తోడి బెయిల్ రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకుంటామని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. జైలులో అధికారులు సుమన్‌ను మానసిక శోభకు గురి చేస్తున్నారని, దోమలు బాగా ఉన్న పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి తెలిపారు. కొంత అనారోగ్యానికి గురైన వైద్యం అందించడం లేదని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇదిలావుంటే రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బెయిల్ పిటిషన్ పై వాదనలను కోర్టు నేటికి వాయిదా వేసింది. జిల్లా జైలులో ఉన్న బాల్కసుమన్‌కు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణకు రాగా కోర్టు పరిశీలించింది. కౌంటర్ పిటిషన్ పై గడువు కావాలని పోలీసులు కోరగా బెయిలు పిటిషన్ పై వాదనలను రేపటికి వాయిదా వేసింది. జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించింది. పోలీసులను, ప్రభుత్వాన్ని నిలదీసిన బాల్కసుమన్‌పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది .

# రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

### మున్సిపల్ ఎన్నికలల్లో

### డ్రామా నడిపించారు

### డ్రామాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్

### మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు మొత్తాన్ని ఒక డ్రామా నడిపించారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క రోజూ మున్సిపాలిటీల అభివృద్ధి గురించి చెప్పలేదని సంజయ్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వ్యక్తిగా, ఒక డాక్టర్‌గా, రాజ్యాంగాన్ని నమ్ముకున్న వ్యక్తిగా అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముందు మా నాయకుడు హరీశ్‌రావు సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి మొదటి డ్రామాకు తెరలేపారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమైనా ఉందా అంటే మన్ను లేదు మశానం లేదని అన్నారు. దావోస్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విహార యాత్రకు చేశాడని.. మొత్తం 12 రోజుల పాటు వెళ్లిన ముఖ్యమంత్రి , దావోసు నుండి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు గురించి చెప్పలేదని పేర్కొన్నారు. పెట్టుబడులపై మంత్రి శ్రీధర్ బాబు అయినా మాట్లాడతాడని అనుకుంటే ఆయన కూడా మాట్లాడలేదని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనను విహార యాత్ర అంటున్నామని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తెలంగాణ జాతిపిత అయిన కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులిచ్చి రెండో డ్రామాకు తెరలేపారని సంజయ్ మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడంలో రేవంత్ రెడ్డి ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నప్పుడు మున్సిపాలిటీల్లో సభలు నిర్వహిస్తాడని.. మున్సిపల్ ఎన్నికలు ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలో సభలు నిర్వహిస్తాడని చెప్పారు. ఏదో ఒక రకంగా ప్రజలను రేవంత్ రెడ్డి మభ్య పెడుతున్నాడని మండిపడ్డారు. ఇతర పార్టీలతో అంటకాగేది రేవంత్ రెడ్డి అని.. కానీ బీఆర్ఎస్‌కు బీజేపీకి లింక్ పెడుతున్నారని విమర్శించారు. వీణా వాణి గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి ముమ్మాటికి జాతిపిత కేసీఆరే అని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని.. తగిన సమయంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని సంజయ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు కేసీఆర్ ను తిట్టడం తప్పా, అభివృద్ధి గురించి మాట్లాడడం లేదని తెలిపారు. తప్పులు చేస్తే చెప్పండి అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ప్రతిరోజు తప్పులు చేస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బ్జడెట్ సమావేశాల్లో నిజాయితీగా ప్రజల సమస్యల పై చర్చ చేయాలన్నారు. ఈ బ్జడెట్ లో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన హామీలకు నిధులు కేటాయించకపోతే వారందరూ కలిసి కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ బ్జడెట్ సమావేశాల్లో రేవంత్ రెడ్డికి ఫేవరేట్ స్జబెక్ట్ అయిన రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుదామని తెలిపారు. సమావేశాలకు వచ్చే ముందు దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలుసుంటే బావుంటుందని రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు. ఎట్టకేలకు దేవాదుల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు శ్రీరామ రక్ష అని రేవంత్ రెడ్డికి తెలుసు అని సంజయ్ అన్నారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేయాల్సిందేనని తెలిపారు. బ్జడెట్ సమావేశాల్లో మాకు మైక్ ఇవ్వమని చెప్పండి, జలాల పై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజిని లాంటి వాడు, ఆయన చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని విమర్శించారు. ఈసారి అయిన అసెంబ్లీనీ గౌరవించి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలని సూచించారు. పార్టీ మారారని ఆసిఫాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌పై అనర్హత వేటు వేశారని సంజయ్ తెలిపారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా స్పీకర్ వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రచారం చేసినా చర్యలు తీసుకోలేదని అన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

### ప్రాజెక్ట్ ఆలస్యానికి అదే కారణం

### సచివాలయంలో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్,పొన్నం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల గౌరవెల్లి ప్రాజెక్టు..ఆలస్యం అవుతుందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.. సచివాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు కోసం తమ మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సిద్ధిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్‌లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలో చర్చించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు భూసేకరణ, పనుల వేగవంతంపై ఎలా ముందుకు వెళ్లాలో చర్చించామన్నారు. భూసేకరణ విషయంలో హామీ ఇచ్చామని తెలిపారు. సంబంధిత నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు సుప్రీంకోర్టులో ఈ ప్రాజెక్టు కేసు విచారణ ఉందని ప్రస్తావించారు. సర్వోన్నత న్యాయస్థానంలో ఎన్వీరాన్‌మెంట్ కేసు గెలుస్తామనే విశ్వాసం తమకుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును అన్ని విధాలుగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో తగ్గని ఉద్రిక్తత

### ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి అస్వస్థత

### పరీక్షించిన వైద్యులు..రెస్ట్ తీసుకోవాలని సూచన

**కామారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**

ఓవైపు కామారెడ్డిలో ఉద్రిక్తత కొనసాగుతున్న వేళ,కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకట రమణారెడ్డి సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి లో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల ఒత్తిడి నేపథ్యంలో ఆయన జ్వరంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆయన పోలీసుల బందోబస్తు నడుమ గృహ నిర్భంధంలో ఉండగా.. డాక్టర్లు ఆయన ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో భూ వివాదానికి సంబంధించి జరుగుతున్న గొడవ.. సవాళ్లు, ప్రతి సవాళ్లకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ఆరోగ్యంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. అయితే మరికొన్ని రోజుల పాటు ఆయనకు విశ్రాంతి అవసరమని సూచించారు. ఇదిలావుంటే కామారెడ్డిలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య సవాళ్ల నేపథ్యంలో స్థానికంగా హైటెన్షన్ వాతావారణం నెలకొంది. సోమవారం జిల్లా కలెక్టర్‌తో బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి భేటీ కావాలనున్నారు. తనపై చేసిన ఆరోపణల నేపథ్యంలో అందుకు సంబంధించిన సాక్ష్యాలు తీసుకురావాలంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను కాంగ్రెస్ నేతలు స్వీకరించారు. అందుకు సంబంధించిన సాక్ష్యాలను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. మరోవైపు డిగ్రీ కాలేజీ భూముల విషయంలో తాను అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని వెంకట రమణారెడ్డి ప్రకటించిన విషయం విదితమే. రాజీనామాకు సిద్ధం కావాలంటూ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములపై స్పష్టత ఇవ్వాలంటూ అధికారులను బీజేపీ డిమాండ్ చేసింది. ఇలా ఇరు పార్టీనేతల విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడంతో కామారెడ్డిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నేపథ్యంలో పోలీసులు వెంటనే అలర్ట్ అయ్యారు. ఇరు పార్టీల నేతలను కలెక్టర్ కార్యాలయానికి పోలీసులు వెళ్లనిస్తారా? లేదా? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. బీజేపీ ఎమ్మెల్యేకు మద్దతుగా కామారెడ్డి వెళ్లేందుకు యత్నించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావును పోలీసులు ఆదివారం హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను అదుపులోకి తీసుకుని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కామారెడ్డి వెళ్తుండగా.. ఆయన్నూ పెద్దశంకర్‌పేట వద్ద అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన విషయం విదితమే.

# కలుషిత ఆహారం పెట్టారంటూ విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్,

రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలల పరిస్థితితులు రోజురోజుకు దిగజారుతున్నాయి. నాణ్యత లేని, కలుషిత ఆహారం పెడుతున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలతో వందలాది మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై దవాఖానల పాలవుతున్నారు. ఇటీవలే నాగర్‌కర్నూల్ సంఘటన మరవకముందే జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడురు గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. కలుషిత ఆహారం పెడుతున్నారని ఆరోపిస్తూ తరగతులు బహిష్కరించి రోడ్డెక్కారు. మంచి ఆహారం పెట్టి, కనీస వసతులు కల్పించాలని, ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు.

# కేజీబీవీ బెడ్స్ టెండర్లలో రూ.100 కోట్ల కుంభకోణం

### లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన

### బీఆర్ఎస్‌వీ నేత గెల్లు శ్రీనివాస్

**హైదరాబాద్,**

కేజీబీవీ బంకర్ బెడ్స్ టెండర్లలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై వెంటనే సీబీఐ విచారణ జరపాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభకోణం విషయంలో ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం లో చలనం లేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి అడ్డుకట్టలేకుండా కొనసాగుతోందని విమర్శించారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ విద్యార్థులు చదువుకునే కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతుల పేరుతో ఈ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని పేర్కొన్నారు .నాసిరకం బంకర్ బెడ్స్ సరఫరా చేసి టెండర్లలో నియమ నిబంధనలను ఉల్లంఘించి ట్రూఫా , ముఫత్లాన్ కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 12 వేల ఒక బెడ్డును లోకల్ ఎంఎస్ఎంఈలకు లకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో టెండర్‌లో భాగస్వామ్యం చేసారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అదే బెడ్డును రూ. 35 వేలకు మధ్యప్రదేశ్ నుంచి కొనుగోలు చేస్తూ ఒక్కో బొడ్డుపై 22 వేల రూపాయలను ఎస్టీమేషన్ కాస్ట్ పెంచి కాంట్రాక్టర్‌కు లబ్ది చేకూర్చారని ఆరోపించారు. మొత్తం 45,360 బెడ్‌లకు గాను ఒక్కో బెడ్డుకు రూ. 33,446 అందజేస్తున్నాని, దాదాపుగా రూ. 164 కోట్ల రూపాయలను ఢిల్లీలో రాహుల్ గాంధీకి చేరవేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కుంభకోణంపై వెంటనే సీబీఐతో న్యాయ విచారణ జరపాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

### పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం

### హైదరాబాద్‌లో పలుచోట్ల మోస్తరు వర్షం

**హైదరాబాద్,**

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భాగ్యనగరంలో పలుచోట్ల వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వరకు భానుడు తన ప్రతాపం చూపినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మబ్బుపట్టి చల్లని గాలులు వీచడంతో నగరంలో ఆహ్లాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. చాలా రోజుల తర్వాత కురిసిన చిరు జల్లులు భాగ్యనగరాన్ని మురిపించాయి. ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతున్న తరుణంలో హైదరాబాద్ నగర ప్రజలను వరుణుడు పలకరించాడు. నగరంలో ఆకాశం మేఘావృతం కాగా.. ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, కాచిగూడ సహా పలుచోట్ల చిరు జల్లులు కురుస్తున్నాయి. మరోవైపు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావం వల్లే వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా అబిడ్స్, బషీర్ బాగ్, సైఫాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అలాగే మీర్ పేట్, బడంగ్ పేట్ ప్రాంతాల్లోనూ వాన పడింది. ఎల్బీ నగర్, మలక్ పేట్, సరూర్ నగర్, చార్మినార్, బీఎన్ రెడ్డి, ఉప్పల్, నాగోల్, అంబర్ పేట్, వనస్థలిపురం, హయత్ నగర్ వంటి ప్రాంతాల్లో ఈదురు గాలులు బలంగా వీచాయి. వికారాబాద్ ప్రాంతంలో వీస్తున్న భారీ ఈదురు గాలులు ప్రస్తుతం హైదరాబాద్ దిశగా వేగంగా కదులుతున్నాయి. ఈ ప్రభావంతో సాయంత్రం 6 గంటల తర్వాత గచ్చిబౌలి, రాజేంద్ర నగర్, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో బలమైన గాలులతో కూడిన చిరు జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. నగరంలో వాతావరణం చల్లబడితే, జిల్లాల్లో మాత్రం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకలో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన (రాళ్ల వర్షం) కురిసింది. భారీ గాలుల కారణంగా షాపుల బోర్డులు, ఫ్లెక్సీలు ఎగిరిపోయాయి. కొన్ని రేకుల ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య ..

**అక్షర్ కలం నాగార్జున సాగర్/ నందికొండ :-**



పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగార్జునసాగర్ లో చోటుచేసుకుంది. విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన వల్లేపు నాగరాజు(39) తండ్రి కోటేశ్వరరావు కులం వడ్డెర వృత్తి వెల్డర్ మరియు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. గత 2 సంవత్సరాల క్రితం ఇతని భార్యాపిల్లలు వదిలేసి వెళ్లిపోవడంతో మానసికంగా ఇబ్బంది పడుతూ గత నెల 13వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం చికిత్స పొందుతూ 22వ తేదీ ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు చనిపోయాడని మృతుని తండ్రి వెంకటేశ్వరరావు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా విజయపురి టౌన్ ఎస్. ఐ జి ముత్తయ్య తెలిపారు.

# తెలంగాణ హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారులు ...

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**



నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ లో తెలంగాణ ఉద్యమకారులు ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుడు హీరేకర్ రమేష్ జి మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ వేసిన పిటీషన్ ను పరిశీలించిన హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యమకారులకు న్యాయం చేయాలని 250 గజాల ఇంటి స్థలంతో పాటు, 25 వేల రూపాయల ఫించను మరియు శాసనసభ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ కూడా 8 వారాలలో నెరవేర్చాలని ఇచ్చిన తీర్పును తెలంగాణ ఉద్యమకారులందరూ స్వాగతిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో హైకోర్టుకు వెళ్లిన ఉద్యమకారుల జేఏసీకి సోమవారం నాడు హైకోర్టు నుంచి శుభవార్త రావడం చాలా సంతోషకరమైన విషయమని 12 సంవత్సరాల తర్వాత ఉద్యమకారుల కల నెరవేరబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ త్వరగా నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు సిరికొండ మధు, పందిళ్ళ సత్యనారాయణ, మంగళగిరి వెంకోజి, పాకా శివ నాగులు, సభావత్ చంద్రమౌళి నాయక్, బోడ విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23:**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం గోదావరి రోడ్డు ప్రాంతానికి చెందిన మామిడి రాజశేఖర్ నిరుపేద దివ్యాంగుడు తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామానికి చెందిన సంకు విజయ పద్మ, విష్ణు స్వరూప్ లు తమ గోదాములో ధాన్యం నిల్వ చేసినందుకు గాను కిరాయి సొమ్ము ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండల కేంద్రానికి చెందిన రైతులు తమకు 2007 సంవత్సరంలో ఇచ్చిన భూమిలో తాము సాగు చేసుకుంటున్నామని, డిజిటల్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎన్ రెడ్డి చిన్న రాజయ్య తనకు గల భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఇట్టి పట్టాను రద్దుచేసి తిరిగి తనకు భూమిని అప్పగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం గంగారం నగర్ బస్తికి చెందిన చిప్ప హరీష్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వ్యాపారం కొనసాగిస్తున్న విషయంపై వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలోని బిసి కాలనీలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ చట్టవిరుద్ధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమంగా చేపట్టిన పనులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో లత నవోదయ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**మందమర్రి, ఫిబ్రవరి 23 అక్షర కలం ప్రతినిధి:**

మాన్యు మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ కృష్ణ గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో పట్టణంలోని లత నవోదయ సైనిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని, పలు బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ లత – నాగరాజు ఆదివారం ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులకు క్రీడల్లో సైతం సమానంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందని, చక్కని క్రమశిక్షణ ఏర్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.



# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

## రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి

## దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం

## డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి

**వికారాబాద్, అక్షరకలం ప్రతినిధి**



రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు



గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు. దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒకవైపు, సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలించాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని ÷ుఐ మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశంలో అంటరాని తనం నిర్మూలనకు 1049లో ఆర్టికల్ 17 ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పూర్తిగా అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయ కరణ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్రం లభించిందని తద్వారా సామాజిక వివక్షను ఎదుర్కొనేందుకు చేయూత లభించిందని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌లు పెంచాలి..

## ఎడిషన్ సెంటర్లకు నాలుగు కార్డుల విధానం సరికాదు

## గతంలో మాదిరి అందరికీ కార్డులు ఇవ్వాలి

## డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే చర్యలను ఖండిస్తున్నాం

## టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి, డీజేఎఫ్ టీ ఖమ్మం జిల్లా అడ్ హక్ కార్యదర్శి అచ్చిరెడ్డి

## కలెక్టర్ అనుదీప్ కు వినతి... ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

డెస్క్ జర్నలిస్టులకు గతంలో మాదిరి అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ కార్యదర్శి కేతిరెడ్డి అచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేసే చర్యలను ఖండించాలని కోరారు. డీజేఎఫ్ టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టికి వినతి పత్రం సమర్పించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీనికి ముందు డీ జే ఎఫ్ టీ తో కలిసి, టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. కలెక్టరేట్ గేటు ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు.



డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దు..

డెస్క్ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించి అన్యాయం చేయొద్దని ఖదీర్, శ్రీనివాసరెడ్డి, అచ్చిరెడ్డి కోరారు. జీవో 252 ద్వారా అక్రిడిటేషన్లను పెంచుతున్నట్టే పెంచుతూ.. రకరకాల కొర్రీలు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల కుదించటాన్ని తీవ్ర అన్యాయంగా పరిగణిస్తున్నామని తెలిపారు. డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే విధంగా అక్రిడిటేషన్ల కార్డుల కేటాయింపులు ఉండటం సమంజసం కాదన్నారు. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. గతంలో ప్రతి జిల్లా (33 జిల్లాలు)కు ఐదుగురికి, ఎడిషన్ జర్నలిస్టులందరికీ అడ్రెడిటేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ఇప్పుడు, కేవలం ఎడిషన్ సెంటర్ కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమన్నారు. ఈ నిబంధన వల్ల చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రెడిటేషన్లకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేరువేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు సలుగురికి పైగా సబ్ ఎడిటర్లు ఉంటారని చెప్పారు. ఒక్కో ఎడిషన్లో మూడు నుంచి ఆరు జిల్లాలున్నాయని వాటికి అనుగుణంగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం ఎడిషన్ కు నాలుగు కార్డులే ఇస్తే కనీసం ఆ జిల్లాల ఇన్చార్జిలకు కూడా అక్రెడిటేషన్లు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. అక్రిడిటేషన్ లు లేని కారణంగా డెస్క్ జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని, విధులు ముగించుకొని అర్ధరాత్రి ఇండ్లకు చేరే డెస్క్ జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి ఉందని, అలాంటప్పుడు వారికి అక్రిడిటేషన్లు లేకపోతే రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రకరకాల కొర్రీలతో అక్రిడిటేషన్లు కుదించటం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కూరాకుల గోపి, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాఘవేంద్ర మూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎన్. మధుశ్రీ, జానీపాష, డీజేఎఫ్ టీ నాయకులు వీసారపు అంజయ్య, బంకా వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, ప్రసాద్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చింతకాని ప్రసాద్, అర్షద్, గోపీ, షకీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అమ్మకానికి మానవ మేధస్సు

మానవ చరిత్రలో పేదరికం ఇప్పటివరకు కేవలం సామాజిక, ఆర్థిక సమస్యగానే పరిమితమైంది. కానీ, 'వంశవాహిక సవరణ' వంటి సాంకేతికతలు అందుబాటులోకి వస్తున్న వేళ.. అసమానతలు సరికొత్త 'జీవశాస్త్ర' రూపం దాల్చవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు ఆస్తులు, సంపద మాత్రమే వారసత్వంగా అం దేవి, కానీ రేపు సంపన్నులు తమ సంతానం కోసం కృత్రిమంగా మేధస్సును, ఆరోగ్య లక్షణాలను 'కొనుగోలు' చేసే స్థాయికి చేరితే, అవకాశాల సమానత్వం అనేది ఒక అందమైన భ్రమగా మిగిలిపోతుంది. అయితే, మేధస్సు అనేది కేవలం వంశవాహికల వల్ల మాత్రమే సిద్ధించదు. వ్యక్తి పెరిగే వాతావరణం, పోషణ, నాణ్యమైన విద్య, సామాజిక పరిస్థితులే అసలైన మేధో వికాసానికి గీటురాళ్లు. విజ్ఞానశాస్త్రం విచక్షణ కోల్పోకుండా, సాంకేతికతను మానవత్వపు పరిధుల్లోనే నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మేధస్సు మార్కెట్ సరుకుగా మారకముందే మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వంశవాహిక సవరణ రంగంలో విప్లవాత్మక పరిశోధనలు చేసినందుకు గాను శాస్త్రవేత్తలు ఇమ్మాన్యుయేల్ చార్పెంటియర్, జెన్నిఫర్ డౌడ్నాలకు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. జీవకణాల్లోని వంశవాహిక భాగాలను అత్యంత



ఖచ్చితత్వంతో సవరించే 'క్రిస్పర్' విధానాన్ని వీరు పరిచయం చేశారు. ఈ ఆవిష్కరణ ప్రధానంగా జన్యుపరమైన వ్యాధులను నయం చేయడానికి ఉద్దేశించబడినప్పటికీ, దీని ద్వారా 'రూపకల్పన శిశువులను' (డిజైనర్ బేబీస్) సృష్టించవచ్చనే చర్చలు తలెత్తాయి.

అయితే, మేధస్సు లేదా వ్యక్తిత్వ లక్షణాలను కృత్రిమంగా మార్చాలనేది నైతికంగా, చట్టపరంగా ఆమోదయోగ్యం కావని అంతర్జాతీయ శాస్త్ర సమాజం స్పష్టం చేసింది. మరిన్ని కనుగొనండి సెక్యూరిటీ ఉత్పత్తులు ఈ-పేపర్ యాక్సెస్ కెరీర్ గైడెన్స్ ెూశ్రీంశీ =ఝఃస - జాగృతీ.. జర జాగ్రత్త! 2018లో చైనా శాస్త్రవేత్త హీ జియాన్కుయ్ వంశవాహిక సవరణ ద్వారా శిశువులను సృష్టించడం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. అంతర్జాతీయ నైతిక విలువలను ఉల్లంఘించినందుకు ఆయన కఠిన కారాగార శిక్షకు గురయ్యారు. ఈ ఉదంతం విజ్ఞానశాస్త్రం ప్రకృతి సిద్ధమైన వైవిధ్యాన్ని దెబ్బతీయకూడదనే బలమైన హెచ్చరికను ఇచ్చిం ది. ఏకరీతి జన్యు లక్షణాలున్న సమాజం భవిష్యత్తులో కొత్త వ్యాధులకు లేదా పర్యావరణ మార్పులకు సులభంగా చితికిపోయే ప్రమా దం ఉంది. ఈ నేపథ్యంలో, భారతదేశం 'సహాయక పునరుత్పత్తి సాం కేతికత (నియంత్రణ) చట్టం, 2021' ద్వారా మానవ పిండాలపై అనధికారిక జన్యు ప్రయోగాలను శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తోంది. ప్రతి వ్యక్తి సహజ జన్యు హక్కులను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత. శాస్త్రీయ పరిశోధనలు వ్యాధి నివారణ, ఆరోగ్య రక్షణ వంటి మానవహిత లక్ష్యాలకే పరిమితమైనప్పుడే సమాజానికి మేలు జరుగుతుంది. అతివపై అతి కిరాతక అఫ్'గన్' ెూఎజవతీఅంవఎవత్ ఒకవేళ వంశవాహిక సాంకేతికతలు భవిష్యత్తులో కేవలం ధనిక వర్గాలకు మాత్రమే అందుబాటులోకి వస్తే, ఆరోగ్య పరంగా కొత్త అసమానతలు పెరగవచ్చు. అయితే మేధస్సు పూర్తిగా వంశవాహికల వల్లనే నిర్ణయించబడుతుందనే భావన శాస్త్రీయంగా సరైంది కాదు. పోషణ, పాఠశాల విద్య, కుటుంబ మద్దతు, సామాజిక వనరులు మేధస్సు అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. కాబట్టి పేదరికాన్ని వంశవాహిక శాపంగా చూడటం తప్పు. సమాన విద్యా అవకాశాలు, నాణ్యమైన ఆరోగ్య సేవలు, సామాజిక న్యాయం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ెూశ్రీంశీ =ఝఃస - అమెరికా, యూరప్ పేచీ ఎటు తేలేను? మేధస్సు అనేది కేవలం వంశవాహికల్లో నిక్షిప్తమైన సమాచారం కాదు, అది వ్యక్తి పెరిగే వాతావరణం, పడే కష్టం, పొందే సంస్కారం, విద్యా విలువల కలయిక. రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడే ప్రతి బిడ్డ తన ప్రతిభను నిరూపించగలడు. 'డబ్బున్న వాడికే తెలివైన బిడ్డ' అనే భావన కేవలం ఒక ఊహాజనిత ప్రశ్నగా మిగిలిపోవాలి తప్ప, అది సామాజిక వాస్తవం కాకూడదు. విజ్ఞాన శాస్త్రం అందించే సాంకేతికత మనుషుల మధ్య అంతరాలను పెంచకూడదు; ఉన్న అంతరాలను తొలగించి అందరికీ సమానత్వాన్ని అందించే వారధిగా మారాలి. మానవత్వాన్ని మించిన మేధస్సు, నైతికతను మించిన విజ్ఞానం లేదని చాటిచెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## ఘనంగా 287వ జయంతి ఉత్సవాలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





నీతి, నిజాయితీ, ధర్మం వంటి సత్యమార్గాలు బోధించిన సంత్ సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజం ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.సంత్ సేవలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ లంబాడా ,గిరజన జాతిలోని మూఢనమ్మకాలను పారద్రోలి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో రూపొందించిన రాజ్యాంగం, హక్కులు ,ప్రభుత్వ పథకాలను పేద, నిమ్న వర్గాలకు అందించేందుకు ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు .ఎస్టీ, బంజారాలకు సమాజ స్థితిగతులను తెలియజేశారని, సంత్ సేవాలాల్ నీతి,న్యాయం , ధర్మాన్ని పాటించాలన్న వారి మార్గదర్శకాలను ,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక గురువని, సేవ, ధర్మం సమ భావనలను బోధించారని, సత్సంగ్ ద్వారా సమాజాన్ని మంచి మార్గంలో పయనించేందుకు కృషి చేశారని అన్నారు. సమావేశానికి ప్రవీణ్ నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, లంబాడ హక్కుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్,ఎరుకల సంఘం అధ్యక్షులు నరసింహ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ, తహసిల్దార్ పరశురాం, కార్పొరేటర్లు దీప్లా నాయక్, నాగార్జున, రవి నాయక్, ఇతర లంబాడా సంస్థల ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మేయర్ , డిప్యూటీ మేయర్, తదితరులు సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రజక కుటుంబంపై దాడి హేయమైన చర్య: దోషులను కఠినంగా శిక్షించాలి



అక్షరకలం దేవరకొండ

నాగర్ కర్నూల్ జిల్లాలో మల్లన్న దర్శనానికి వెళ్లిన రజక కుటుంబంపై అగ్రకులాల వారు చేసిన దాడిని నిరసిస్తూ సోమవారం దేవరకొండలో బీసీ సంక్షేమ సంఘం, రజక సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు మాట్లాడారు. దైవ దర్శనానికి వెళ్తున్న చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని, కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం వల్ల రెండు నెలల పసిపాప మరణించడం అత్యంత దారుణమని సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ ఆమంచి అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారకులైన వారిపై హత్య నేరంతో పాటు సామాజిక దూషణ కింద కఠిన కేసులు నమోదు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు. బాధితులకు న్యాయం చేసి, నిందితులకు శిక్ష పడేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్, పగిళ్ల బుచ్చయ్య, నారాయణ, శ్యామ్, అనిల్, సంతోష్, హరి, రాంబాబు, కుమార్, పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశాలు



యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశాలు సోమవారం భువనగిరి జిల్లా గ్రంథాలయంలో జరిగాయి. యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి అధ్యక్షతన బడ్జెట్ 2026-27 సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, జిల్లా విద్యాశాఖ సిబ్బంది, జిల్లా ఉపసంచాలకులు వయోజన విద్య , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం. సుధీర్ మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2026-27 బడ్జెట్ అంచనాలును ఆమోదించి పౌరసంచాలకులు శాఖ హైదరాబాద్ వారికి ప్రతిపాదనలు పంపుటకు తీర్మానించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, జిల్లాలోని శాఖా గ్రంథాలయాల్లో మౌలిక వసతులు కల్పించుట వంటి అంశాలకు ఆమోదం తెలిపారు. దీంతో పాటు జిల్లా కేంద్ర గ్రంథాలయం లో దివ్యాంగుల కొరకు దివ్యాంజన్ సెక్షన్ ప్రారంభించారు.

## పోయిన సెల్ ఫోన్ దొరకబట్టి అందజేసిన సీఐ హనుమంతు

ఆత్మకూరు (ఎం) :అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో కల్వపల్లి గ్రామానికి చెందినటువంటి పసునూరి సంధ్య 15 రోజుల కిందట ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. ఈ విషయాన్ని ఆత్మకూరు పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు ఇవ్వగా సీఐ హనుమంతు ఎంక్వయిరీ చేసి దొరకబట్టి సోమవారం రోజు సంధ్య కు సెల్ ఫోన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు బృందం పాల్గొనడం జరిగింది.



# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

హాజరైన నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు భక్తుల శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జారా సమాజ అభ్యున్నతికి మహారాజ్ గారు చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. సమాజంలో ఐక్యత, సేవాభావం, సత్యనిష్ఠ వంటి విలువలను పాటిస్తూ యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత-శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, బంజారా సంఘాల ప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# కళేబరాలకు తరలిస్తున్న ఆవుల పట్టివేత

అక్షర కలం : చిట్యాల



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలో అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనాన్ని చిట్యాల పోలీసులు పట్టుకున్నారు. చిట్యాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం ఐదు గంటల ప్రాంతాల్లో స్థానిక బాలాజీ స్వీట్ హౌస్ ఎదురుగా పోలీసులు తనకి నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో దగ్గర దగ్గరగా ఊపిరి ఆడకుండా తొమ్మిది ఆవులను గుర్తించామన్నారు. ఈ ఆవులను కోదాడ నుండి చిట్యాల మీదుగా హైదరాబాద్ కళేబరాలకు కు తరలిస్తున్నారని , అక్రమంగా తరలిస్తున్న వాహనం ఓనర్ పై కేసు నమోదు చేసి ఆవులను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించామని చిట్యాల ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న లారీలు సీజ్

అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను నార్కట్ పల్లి పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్ పల్లి ఉన్న కామినేని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అక్రమంగా రెండు లారీలలో ఇసుకను రవాణా చేస్తున్నారని పక్కా




సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకొని టీజీ 07టీ 4554 , టీఎస్ 07 యు హెచ్ 4554 నెంబరు గల ఇసుక రవాణా చేస్తున్న లారీలను గుర్తించామన్నారు. లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకొని విచారించగా ఇసుకను హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు తెలిపారని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్ పల్లి ఎస్సై విష్ణుమూర్తి తెలియజేశారు .

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆసీస్ భారీ విజయం..

## ఆట





టీ20 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియా జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌లో భారీ విజయాన్ని నమోదు చేసింది. పల్లెకెలె వేదికగా శుక్రవారం జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో పసికూన ఒమన్‌పై 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి టోర్నీని ముగించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆసీస్ బౌలర్ల ధాటికి ఒమన్ జట్టు కేవలం 16.2 ఓవర్లలో 104 పరుగులకే కుప్పకూలింది. అనంతరం 105 పరుగుల చిన్న లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఎక్కడా తగ్గలేదు. ఓపెనర్లు ఆది నుంచే విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కెప్టెన్ మిచెల్ మార్ష్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 9.4 ఓవర్లలోనే ఒక వికెట్ నష్టపోయి 108 పరుగులు చేసి మ్యాచ్‌ను లాంఛనంగా ముగించారు. దీంతో ఆస్ట్రేలియా ఇంకా 62 బంతులు మిగిలి ఉండగానే ఈ అద్భుత గెలుపును తమ ఖాతాలో వేసుకుంది. టోర్నీలో వరుస ఓటములతో ఇదివరకే ఇంటిదారి పట్టిన ఆసీస్ జట్టుకు ఈ విజయం కాస్త ఊరటనిచ్చింది. బంతితో మాయ చేసిన ఆడమ్ జంపాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ జట్టుకు ఆస్ట్రేలియా బౌలర్లు చుక్కలు చూపించారు. ఇన్నింగ్స్ మొదటి బంతికే జేవియర్ బార్ట్‌లెట్ వికెట్ తీసి ఒమన్‌ను దెబ్బకొట్టాడు. ఆ తర్వాత కూడా ఆసీస్ బౌలర్లు కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసి ప్రత్యర్థికి ఎక్కడా అవకాశం ఇవ్వలేదు. స్పిన్నర్ ఆడమ్ జంపా తన మాయాజాలంతో ఒమన్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. కేవలం 21 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టి వారి పతనాన్ని శాసించాడు. అలాగే గ్లెన్ మాక్స్‌వెల్ రెండు వికెట్లు (2/13), జేవియర్ బార్ట్‌లెట్ రెండు వికెట్లు (2/27) తీసి ఒమన్‌ను పూర్తిగా కట్టడి చేశారు. ఒమన్ జట్టులో వసీం అలీ ఒక్కడే 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచి కాస్త పోరాటం చేశాడు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలం కావడంతో ఆ జట్టు 16.2 ఓవర్లలోనే 104 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఏమాత్రం కనికరం చూపించలేదు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగారు. ముఖ్యంగా కెప్టెన్ మిచెల్ మార్ష్ ఒమన్ బౌలర్లను ఉతికి ఆరేశాడు. కేవలం 33 బంతుల్లోనే 64 పరుగులు చేసి అజేయంగా (నాటౌట్) నిలిచాడు. అతనికి తోడుగా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ కూడా 32 పరుగులు చేసి జట్టు విజయానికి గట్టి పునాది వేశాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు ఏకంగా 93 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ట్రావిస్ హెడ్‌ను షకీల్ అహ్మద్ (1/29) అవుట్ చేసి ఒమన్‌కు ఈ ఇన్నింగ్స్‌లో ఏకైక వికెట్ అందించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా కేవలం 9.4 ఓవర్లలోనే 108/1 స్కోరుతో లక్ష్యాన్ని చేరుకుంది. ఈ టోర్నీలో సూపర్-8కి చేరకపోయినా, చివరి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఆసీస్ తమ అభిమానులను అలరించింది.

## ఆస్ట్రేలియాను చిత్తు చేసిన భారత్

ఆస్ట్రేలియా గడ్డపై భారత మహిళల క్రికెట్ జట్టు అద్భుతం సృష్టించింది. అడిలైడ్ ఓవల్ వేదికగా శనివారం జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాపై 17 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుని దశాబ్దాల చరిత్ర తిరగరాసింది. దాదాపు పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియాలో ద్వైపాక్షిక సిరీస్ గెలవడం విశేషం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 176 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా జట్టును మన బౌలర్లు తీవ్రంగా ఒత్తిడికి గురిచేశారు. కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి ఆసీస్ జట్టు 20 ఓవర్లు ముగిసేసరికి తొమ్మిది వికెట్లు కోల్పోయి కేవలం 159 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు సమిష్టి కృషితో సాధించిన ఈ అద్భుతమైన విజయం పట్ల దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచింది. భారత బ్యాటింగ్ ఇన్నింగ్స్‌లో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, యువ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ వీరవిహారం చేశారు. ఆరంభంలోనే షఫాలీ వర్మ వికెట్ కోల్పోయిన దశలో ఈ ఇద్దరూ కలిసి ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నారు. స్మృతి మంధాన కేవలం 55 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో చెలరేగి 82 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించింది. మరోవైపు జెమీమా రోడ్రిగ్స్ కూడా ఎంతో ధాటిగా ఆడుతూ 46 బంతుల్లో 59 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు అత్యంత కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ భారీ స్కోరు దిశగా పయనించింది. ఆఖర్లో వరుస వికెట్లు పడినప్పటికీ, వీరిద్దరి మెరుపు ఇన్నింగ్స్‌లే టీమిండియా చారిత్రక విజయానికి బలమైన పునాది వేశాయి. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు భారత బౌలర్లు ఆరంభంలోనే కోలుకోలేని షాక్ ఇచ్చారు. యువ స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్, శ్రీ చరణి తమ స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. పవర్ ప్లే లోనే ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చి మ్యాచ్‌ను మన ఆధీనంలోకి తెచ్చారు.

## ఇషానీ జోహార్‌తో విడాకులు తీసుకున్న రాహుల్ చాహర్

భారత క్రికెటర్ రాహుల్ చాహర్, తన భార్య ఇషానీ జోహార్‌తో విడాకులు తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన వీరి వివాహ బంధం ముగియడంపై రాహుల్ సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశారు. గత కొద్ది కాలంగా వ్యక్తిగత జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారత స్పిన్నర్ రాహుల్ చాహర్, తన వైవాహిక బంధానికి ముగింపు పలికారు. ఫ్యాషన్ డిజైనర్ అయిన ఇషానీ జోహార్‌తో పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. రాహుల్ తన విడాకుల నిర్ణయం గురించి ఓ సందేశాన్ని పంచుకున్నారు. "నేను చాలా చిన్న వయసులోనే పెళ్లి చేసుకున్నాను. అప్పట్లో నన్ను నేను, నా విలువలను, జీవితం వైపు నా దిశను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాను" అని రాహుల్ పేర్కొన్నారు. గత 15 నెలలుగా కోర్టు ప్రక్రియల ద్వారా వెళ్తున్న సమయంలో సహనం, నిజాయితీ ప్రాముఖ్యతను తెలుసుకున్నట్లు ఆయన వివరించారు. "నేను ఈ బంధాన్ని కోపంతోనో, విచారంతోనో ముగించడం లేదు. పూర్తి స్పష్టతతో ముందుకు సాగుతున్నాను. కొన్ని సంబంధాలు కేవలం మనకు జీవిత పాఠాలు నేర్పడానికే వస్తాయి" అని రాహుల్ రాసుకొచ్చారు. ఈ విడాకులను ఒక ముగింపుగా కాకుండా కొత్త ప్రారంభంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆత్మగౌరవం, ప్రశాంతత, భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగుతానని, తన మనసులో ఎలాంటి చేదు అనుభవాలను ఉంచుకోవాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. రాహుల్ - ఇషానీ బంధం నేపథ్యం.. 2019లో జైపూర్ వేదికగా రాహుల్, ఇషానీ నిశ్చితార్థం జరిగింది. ఆ తర్వాత 2022లో వీరిద్దరూ ఒక్కటయ్యారు. సుమారు నాలుగు ఏళ్ల సహజీవనం (నిశ్చితార్థం నుండి) తర్వాత వీరు విడిపోవాలని నిర్ణయించుకున్నారు. మార్చి 9న వీరి వివాహ వార్షికోత్సవం జరుపుకోవాల్సి ఉండగా, అంతకంటే ముందే చట్టపరంగా విడిపోయారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA

## స్టార్ హీరో హీరోయిన్లకు మించిన క్రేజ్

ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్ధతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్ధతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట. ఇప్పుడు ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.



## పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రియ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.








# మాస్టారుగా మారిన కలెక్టర్

## విద్యార్థులకు స్వయంగా గణిత పాఠాలు

## బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

## మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశం

## లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





ప్రభుత్వ పాఠశాలల ద్వారా ప్రయివేట్ పాఠశాలలకు మించి విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ చెప్పారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతిక్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, బోధన విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా 9వ తరగతి గణితం తరగతిలోకి వెళ్లి విద్యార్థులతో చర్చిస్తూ స్వయంగా గణిత పాఠాలను బోధించారు.విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. సబ్జెక్టుపై పట్టు పెంచుకోవాలని, ప్రతిరోజూ ప్రాక్టీస్ చేయాలని, లక్ష్యాన్ని పెట్టుకుని చదవాలని విద్యార్థులకు సూచించారు. గణితంలో తడబాటుకు గురవుతున్న అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా విద్యార్థులకు వివరించి విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్స్ పరిస్థితి, ఫర్నిచర్, విద్యుత్ తదితర సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు నిరంతరం కల్పించాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. డిఈఓ భిక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కర్ల రాజేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

స్వయంగా నివాసాని కి వెళ్లి ఇంటి మంజూరి ఉత్తర్వులను అందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట అక్షర కలం

ఇటీవల మరణించిన కర్ల రాజేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ మేరకు ఉత్తర్వుల కాపీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోదాడలో కర్ల రాజేష్ ఇంటికి వెళ్లి రాజేష్ తల్లి కర్ల లలితకు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని రెండు, మూడు నెలల్లో పూర్తి చేసి అందించాలని సంబంధిత హౌసింగ్ ఏఇని ఆదేశించారు. పనుల్లో జాప్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద రాణి, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అభినందనలు స్వీకరించిన కౌన్సిలర్ ఉమా అంజన్ గౌడ్.

భారీ మెజార్టీతో గెలుపొందిన 30వ వార్డు ప్రజాప్రతినిధికి శుభాకాంక్షలు



కోదాడ : ఫిబ్రవరి 23 (అక్షర కలం)

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో 30వ వార్డు కౌన్సిలర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించిన కారింగుల అంజన్ గౌడ్ సతీమణి ఉమా అంజన్ గౌడ్‌ను కోదాడ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసిఅభినందించారు.పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, అంజన్ గౌడ్ జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాడిన వ్యక్తి అని ప్రశంసించారు. అదే స్ఫూర్తితో ఉమా అంజన్ గౌడ్ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ముఖ్యంగా జర్నలిస్టుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని పారదర్శక పాలన అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు నారప రాజు హరికిషన్, బంకా వెంకటరత్నం, వంగవీటి శ్రీనివాసరావు,కోట రాంబాబు, బాదే రాము,కొలిచలం నరేష్, పగడాలవాసు, బండి శ్రీను,జూలూరి బసవయ్య, తునగర్ సైదులు, శివ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీ కళాశాల విద్యార్థికి టైక్వాండో లో రాష్ట్రస్థాయి బంగారు పతకం

నల్లగొండ అక్షర కలం

గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన టైక్వాండో??స్టేట్ సి యమ్ కప్ ఛాంపియన్‌షిప్‌లో 78 కేజీల విభాగంలో "యన్.మనోజ్ యాదవ్" బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ గారు మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థి నాలుగు రోజులపాటు నిర్వహించిన టైక్వాండో అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయిలో బంగారు పథకాన్ని సాధించి ప్రతిష్టాత్మకమైన గుర్తింపుతేవడం కళాశాలకు గొప్ప గర్వకారణం అని అన్నారు. ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ గారు ఫిజికల్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ శ్రీనివాస రెడ్డి గారు , నర్సింగ్ కోటయ్య,డాక్టర్ వెంకటేష్ గారు, మన్నెం వెంకటయ్య, కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందించారు.




# ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్షరకలం



త్వరలో నిర్వహించు ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించబడతాయని, ఇట్టి వార్షిక పరీక్షలకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్, మున్సిపల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశ్న, జవాబు పత్రాలు డోర్ క్లోజ్డ్ వాహనాలలో మాత్రమే తరలించాలని సూచించారు. జిల్లాలో 69 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణకు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా అదనపు బస్సులు నడపాలని తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిఈఓ అశోక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, డిపిఓ యాదగిరి, పోలీస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..



నల్గొండ అక్షర కలం

నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు నేరుగా బాధితుల వినతులను స్వీకరించి, వారి సమస్యలను ఓర్పుతో విన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది పిర్యాదుదారులు తమ వ్యక్తిగత, భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు మరియు ఇతర ఫిర్యాదులను సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణ విచారణ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా ఉన్నతాధికారులను కలుసుకొని తమ సమస్యలను వెల్లడించుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా ఫాలోఅప్ చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధితులు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

సూర్యాపేట అక్షర కలం

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ద పెట్టి పరిష్కరించాలని



అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 48 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 8, వైద్య ఆరోగ్య శాఖ అధికారి 7, డి ఆర్ డి ఓ 6 మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 99 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు , మహిళా, శిశు సంక్షేమ అధికారి కే. నర్సింహారావు,,డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,,డి ఈ ఓ ఆశోక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్ అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మన వార్డు మన శుభ్రత అనే ధ్యేయంతో గ్రాడ్యుయేషన్ యువత.

28 వ వార్డును శుభ్రం చేస్తూ సమాజ సేవలో ముందున్న నిరుద్యోగులు

డ్రైనేజీ కాలువలు తీస్తున్న తోట జ్యోతి శ్రీను మిత్ర మండలి



కోదాడ : ఫిబ్రవరి 23 (అక్షర కలం)

కోదాడ పట్టణంలో గత వారం రోజుల నుంచి 28వ వార్డులో నిరుద్యోగ యువత మనవార్డు మనశుభ్రత అనే ధ్యేయంతో గత కొంత కాలంగా వార్డులో నిలిచిపోయిన సిసి రోడ్ల మరమ్మతులు మరియు కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగించుట మురికి కాలువలో డ్రైనేజీ శుభ్రం చేయడం లాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. 28 వ వార్డు కౌన్సిలర్ తోటజ్యోతిశ్రీను పిలుపుమేరకు 28 వవార్డు అభివృద్ధి చేసే దిశగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

# బి యన్ ఎస్ ఎస్ 163 సెక్షన్ ను పకడ్బందీగా అమలు చేయాలి .. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఇంటర్ వార్షిక పరీక్షలు జరిగే పరీక్ష కేంద్రాల వద్ద తహసీల్దార్ లు బి యన్ ఎస్ ఎస్ – 163 సెక్షన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఈనెల 25 నుండి మార్చి 18 వరకు (ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు) నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో బీఎన్ఎస్ఎస్– 163 సెక్షన్ అమలు చేయాలని తహసిల్దారులను ఆదేశించారు.పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

# నిబంధనలకు తూట్లు.. ఫీజులకు ఎగనామం: తాటికోల్ వెంచర్ ఆగడాలపై మాజీ ఉపసర్పంచ్ ధ్వజం

అక్షరకలం దేవరకొండ



నిబంధనలు అతిక్రమిస్తూ, గ్రామపంచాయితీకి చెల్లించాల్సిన ఫీజులు ఎగ్గొట్టి కొనసాగిస్తున్న వెంచర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తాటికొల్ మాజీ ఉపసర్పంచ్ సామల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెంచర్ డెవలపర్ల ఆగడాలను, అధికారుల ఉదాసీనతను ఎండగట్టారు. వెంచర్ డెవలపింగ్ ప్రారంభించి ఏడాది గడుస్తున్నా, గ్రామపంచాయితీకి చెల్లించాల్సిన ఎటువంటి ఫీజులు చెల్లించలేదని రవి గౌడ్ ఆరోపించారు. దీనివల్ల పంచాయితీ ఆదాయానికి భారీ గండి పడుతోందని పేర్కొన్నారు.అధికారులు ఇచ్చిన ప్లాన్ ప్రకారం కాకుండా, క్షేత్రస్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వెంచర్ పనులు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జిల్లా పంచాయతీ అధికారి (ఋుూా) ఆదేశాల మేరకు వెంచర్ పనులు నిలిపివేయాలని నోటీసులు ఇవ్వాల్సి ఉండగా, పంచాయతీ కార్యదర్శి ఇప్పటివరకు నోటీసులు జారీ చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ అక్రమాలపై మండల పరిషత్ అధికారి (వీూా), కార్యదర్శి స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని, ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేశారని విమర్శించారు.వెంచర్ యజమాని వెంటనే పంచాయితీకి రావాల్సిన బకాయిలు చెల్లించేలా చూడాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# తాటికోల్ వెంచర్‌ను పరిశీలించిన ఎంపీఓ సాగర్

గ్రామస్తుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అధికారులు

అక్షరకలం దేవరకొండ



దేవరకొండ మండల పరిధిలోని తాటికోల్ గ్రామ సమీపంలో వెలసిన ఓ వెంచర్‌ను మండల పరిషత్ అధికారి సాగర్ (ఎంపీఓ) సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ వెంచర్ ఏర్పాటులో నిబంధనలు ఉల్లంఘించారని, దీనివల్ల గ్రామానికి ఇబ్బందులు కలుగుతున్నాయని గత కొద్దిరోజులుగా గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.గ్రామస్తుల ఫిర్యాదుల నేపథ్యంలో దేవరకొండ ఎంపీడీఓ స్పందించి, వెంచర్‌ను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఎంపీఓను ఆదేశించారు.ఎంపీడీఓ ఆదేశాల మేరకు ఎంపీఓ తన సిబ్బందితో కలిసి తాటికోల్ వెంచర్‌కు చేరుకున్నారు. వెంచర్ లేఅవుట్, డ్రైనేజీ వ్యవస్థ, ఇతర అనుమతులకు సంబంధించిన పత్రాలను ఆయన ఆరా తీశారు. వెంచర్ నిర్వహణలో ఏవైనా అక్రమాలు జరిగాయా? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారా? అనే కోణంలో గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టారు.

## పై అధికారులకు నివేదిక అందిస్తాం: ఎంపీఓ

"గ్రామస్తుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు వెంచర్‌ను పరిశీలించడం జరిగింది. ఇక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను, ఆరోపణల్లోని నిజానిజాలను క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తాం. నిబంధనల అతిక్రమణ జరిగినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం." అని ఎంపీఓ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌లు పదవి బాధ్యతలు.

మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి

కోదాడ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ పదవులకు వన్నె తేవాలి

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





కోదాడ : ఫిబ్రవరి 23 ( అక్షర కలం)

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని, చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు కలిసికట్టుగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గా కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ గా దేవరపల్లి మల్లీశ్వరి లు పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారిని అభినందించి మాట్లాడారు. పాలకవర్గ సభ్యుల సమన్వయంతో పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్నారు. పట్టణాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా కోదాడలో నిలపాలి అన్నారు. ఆదర్శవంతంగా పనిచేసి కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ పదవులకు వన్నె తేవాలన్నారు. పట్టణ అభివృద్ధిలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి, నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సోమవారం మొత్తం 138 వ్యాధులు రాగా రెవిన్యూ శాఖకు 78 , తక్కిన



60 వివిధ శాఖలకు చెందిన ఫిర్యాదులు ఉన్నాయి.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, చండూరు ఆర్టీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డి ఓ. రమణారెడ్డి,



జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన

వివిధ పథకాల పనులపై సమీక్ష

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన పనులను ప్రాధాన్యత క్రమంలో, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అంగన్వాడి కేంద్రాలు, మూత్రశాలలు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, కాంపౌండ్ గోడలు, మూత్రశాలల నిర్మాణం వంటి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చిన్నారులు మరియు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందేలా నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. అదేవిధంగా పీఎం శ్రీ పాఠశాలలు, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయాలని , యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ డి ఎఫ్, ఎంపీ లాడ్స్ నిధులతో చేపడుతున్న పనులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. రెవిన్యూ అదనపుకలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి ఎలక్ట్రిసిటీ ఈడబ్ల్యుఐడీసీ తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.



# టీడీపీ బలోపేతమే లక్ష్యం: కొండమల్లెపల్లిలో కీలక సమావేశం

అక్షరకలం దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కొత్త కమిటీల ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. ఈ జాబితాను జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి ఆమోదం కోసం పంపిస్తున్నట్లు, అనుమతి రాగానే అధికారికంగా ప్రకటిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నేతలు పొలంపల్లి అశోక్ కుమార్, శ్రీపతి సతీష్ కుమార్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే



అక్షర కలం బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలోని అంతమ్మ గూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులకు మరియు మహిళా భవన్ నిర్మాణానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతమ్మగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా (చీ=జు+ూ) మంజూరైన నిధులతో రోడ్డు పనులు చేపడుతున్నామని అన్నారు. అలాగే సిసి రోడ్ మరియు మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను కూడా సకాలంలో పూర్తి చేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# 15 రోజుల్లోగా మాన్యం చల్క హెల్త్ సెంటర్ పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం అయన నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి జైలు సమీపంలో నిర్మాణంలో ఉన్న మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను తనిఖీ చేశారు. మొదటిసారిగా ఈ భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవనం నిర్మిస్తున్న స్థలం, అంచనా వ్యయం ,తదితర వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భవనాన్ని పూర్తి చేసేందుకు మరికొంత బడ్జెట్ అవసరం ఉందని డి ఎం హెచ్ ఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటివరకు నిర్వహిస్తున్న పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని పరికరాలను ఇక్కడ వినియోగించడం జరుగుతుందని, అయితే భవన నిర్మాణానికి మరికొంత బడ్జెట్ అవసరం ఉన్న విషయాన్ని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సైతం జిల్లా కలెక్టర్ దృష్టికి



తీసుకువచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 15 రోజుల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవనం మొత్తాన్ని పరిశీలించారు. డాక్టర్ గదులు, పేషంట్స్ వేచి ఉండే గది, ల్యాబ్, స్టోర్, వివిధ గదులు ,వార్డులు, ర్యాంప్, టాయిలెట్ సౌకర్యం, అలాగే నీటి వసతి. పరిసరాలు అన్నింటిని పరిశీలించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ నేత నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మావిళ్ళ మల్లేష్ మృతి బాధాకరం



**అక్షరకలం దేవరకొండ**

డిండి మండలం ఎర్రారం గ్రామానికి చెందిన మావిళ్ళ మల్లేష్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఎర్రారం గ్రామంలో మల్లేష్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లేష్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ రమావత్ వెంకట్రామ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,జంగయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

**39 మంది విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన సంజయ్ దాస్ గౌడ్**



**అక్షర కలం : చిట్యాల**

సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరీక్ష ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న 39 మంది పదవ తరగతి విద్యార్థులకు ఆయన ఆర్థిక సహాయం అందించారు. వారి పరీక్ష ఫీజులను స్వయంగా భరించి చెల్లించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతున్న సంజయ్ దాస్ గౌడ్, డబ్బుల కొరత వల్ల ఏ విద్యార్థి చదువు ఆగకూడదు. విద్యే వారి భవిష్యత్తును నిర్మిస్తుంది అని పేర్కొన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు బాదం బిక్షపతి, తెలంగాణ ఉద్యమ నాయకులు జోగు లింగస్వామి, జిట్ట మల్లేష్, ఉపాధ్యాయులు చెలకరాజు శ్రీనివాస్, నర్రా సరళ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు సంజయ్ దాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సొంత నిధులతో పనులు వార్డు అభివృద్ధి పనులు

### కౌన్సిలర్ కుక్కల మోహన్ కు ప్రజల ప్రశంసలు

**అక్షర్ కలం : చిట్యాల**

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు సంజీవ్ నగర్‌లో కొంతకాలంగా కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ ముందడుగు వేసి సమస్య నివారణకు చర్యలు చేపట్టారు. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో యంత్రాల ద్వారా మురుగు కాల్వలను శుభ్రపరిచారు. సెప్టిక్ ట్యాంకర్ ద్వారా నిల్వైన మురుగునీటిని పూర్తిగా తొలగించడంతో ప్రాంతంలో నెలకొన్న దుర్వాసన, దోమల సమస్యలు తగ్గుముఖం పట్టాయి. ఈ పనులను కౌన్సిలర్ స్వంత నిధులతో నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కుక్కల మోహన్ మాట్లాడుతూ, వార్డులో ఉన్న సమస్యలను ప్రాధాన్యత



క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమస్యల రహితంగా, పరిశుభ్రమైన వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్న సమస్య పరిష్కారానికి స్వయంగా నిధులు వెచ్చించి పనులు చేయించడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై స్పందించే ప్రజాప్రతినిధులు అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేపూరి యాదయ్య, పాల సహకార సంఘం చైర్మన్ జిట్టా రవి, అమరోజు మదన్, బోయ సురేష్, జిట్ట సాయి, జిట్ట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి మిషన్ కార్మికుడికి ఆర్థిక సహాయం అందించిన కాసాల జనార్దన్ రెడ్డి



**అక్షరకలం, చండూరు**

చండూరు మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో గాలి మిషన్ పెట్టుకొని రోజువారీగా జీవనం సాగించేటి కార్మికుడు పట్ల వెంకన్నకు సరైన వసతి సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్దన్ రెడ్డి సోమవారం వెంకన్నకు ఆర్థిక సహాయం కింద రూ.5000 రూపాయలు అందజేశారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ తనకు ఉన్నంతలో పేదవారిని ఆదుకోవడమే ధ్యేయంగా ముందు సాగుతానన్నారు. ఇట్టి కార్యక్రమంలో తిరుమణి శ్రీనివాస్ , కాసాల పాండురంగారెడ్డి, కట్కూరి రంగారెడ్డి, భూతరాజు జంగయ్య, వందనపు నరేందర్, భూతరాజు లింగయ్య, భూతరాజు శేఖర్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే

**అక్షర కలం బీబీనగర్**



యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం అంతమ్మగూడెం గ్రామానికి చెందిన పచ్చిమట్ల యశోధ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో యశోధ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను ఎమ్మెల్యే బహూకరించారు.

## తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ..

### 80 తులాల వెండి, బంగారం మాయం!

**అక్షరకలం దేవరకొండ**

నల్గొండ జిల్లా దేవరకొండ మండలంలోని కొండభీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం రాత్రి భారీ చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఒక ఇంట్లోకి చొరబడిన దొంగలు పెద్ద మొత్తంలో నగదు, బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శంకరయ్య. శంకరయ్య శనివారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పని మీద హైదరాబాద్ వెళ్లారు. దీన్ని అదనుగా చూసుకున్న దొంగలు శనివారం రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు.బీరువాలను పగలగొట్టి అందులో ఉన్న రూ. 1 లక్ష నగదు, 5 తులాల బంగారం, మరియు 80 తులాల వెండి ఆభరణాలను అపహరించారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ నుండి తిరిగి వచ్చిన శంకరయ్య, ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. లోపల సామాగ్రి చెల్లాచెదురుగా పడి ఉండటం, నగదు, నగలు మాయమవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. గ్రామంలోని సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ భారీ దొంగతనంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



## ప్రజా వాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్‌హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 54 అర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 26, పంచాయతీ శాఖ 7,ఇరిగేషన్ 5, ఎలక్ట్రిసిటీ 3, ఎంప్లాయిమెంట్ టీమ్ 3, వ్యవసాయ 2, ఈ ఈ డివిజన్ 2,మున్సిపాలిటీ 2, గ్రామీణాభివృద్ధి శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్, సంక్షేమ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలిపారు.సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ,జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం : సిడిపిఓ చంద్రకళ

**అక్షరకలం దేవరకొండ**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం దేవరకొండ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 'భేటీ బచావో – భేటీ పడావో' కార్యక్రమంపై మండల స్థాయి కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు:సిడిపిఓ శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల ఆడపిల్లల విద్య కుంటుపడటమే కాకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే 1098 హెల్ప్ లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఏ సి డి పి ఓ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఫోటోలు పంపకూడదని సూచించారు.షీ టీమ్ ఎస్సై సాలకమ్మ గారు



మాట్లాడుతూ.. సైబర్ బుల్లింగ్ లేదా డిజిటల్ వేధింపులకు గురైతే 1930 లేదా మహిళా హెల్ప్ లైన్ 181 కి ఫిర్యాదు చేయాలన్నారు.ఎంపీడీవో శ్రీమతి పార్వతి గారు మాట్లాడుతూ, ఈ అంశాలపై గ్రామస్థాయిలో మీటింగ్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్. రాధ, ఎం. విజయలక్ష్మి, డి. చిట్టెమ్మ, అంగన్వాడీ టీచర్లు పద్మ, సుశీల, మణెమ్మతో పాటు ఎడ్యుకేషన్, హెల్త్, ఐకెపి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆరో వార్డులో సమస్యలను పరిశీలించేందుకు పాదయాత్రను ప్రారంభించిన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్.

**అక్షర కలం / ఇల్లందు.**



ఇటీవల ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ గా 17న ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటగా ఇల్లందు పట్టణంలోని ఆరో వార్డులో కౌన్సిలర్ రాధా కమల్ కుమార్ కోరి ఆధ్వర్యంలో సోమవారం నూతన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ సమస్యలను పరిశీలించేందుకు పాదయాత్రను ప్రారంభించారు. తొలుత ప్రథమంగా 6వ వార్డు సమస్యలను పరిశీలించేందుకు వచ్చిన దొడ్డ కిరణమిత్ర డానియల్ దంపతులను ఆ వార్డు కౌన్సిలర్ రాధా కమల్ కుమార్ కోరి ఆధ్వర్యంలో శాలువా కప్పి



ఘనంగా సత్కరించారు. అనంతరం వార్డు సమస్యలను వివరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ పాదయాత్రలో సమస్యలున్న వార్డు వీధులను వార్డు కౌన్సిలర్ రాధా కమల్ కుమార్ కోరి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ వార్డులో భగీరథ పైపులైనుకు లీకేజ్ కావడం మూలంగా వారం రోజుల నుండి మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, పైపుల లీ కేజులను సరి చేయాలని, వీధిలైట్లు కావాలని, సుమారు 6 నెలల నుండి కాలువలను శుభ్రం చేయకపోవడంతో సిల్టు పేర్కొని పోయి దుర్గంధం వెదజల్లుతోందని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కాలువలలోని సిల్ట్ ను తొలగించాలని కౌన్సిలర్ కోరారు. ఈ వార్డులో కుక్కల బెడద, కోతుల బెడద తీవ్రంగా ఉందని దీంతో స్త్రీలు బజారు కు వెళ్ళలేకపోతున్నారని నివారణ చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ కమల్ కోరి, ఎమ్మార్పీఎస్ దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, స్థానిక నేత ఎనగంటి చిన్న శ్రీను , కొండపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి కరపత్రాలు విడుదల చేసిన ఐటిడిఎ,పిఓ, బి.రాహుల్,



**అక్షర కలం/భద్రాచలం**

శ్రీ జ్వాల లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభుతిరుకళ్యాణమహోత్సవాలకుఐటీడీఏప్రాజెక్టుఅధికారిబి.రాహుల్ నుఆహ్వానించడంజరిగిందని శ్రీ జ్వాలా లక్ష్మీనరసింహ ఆలయం పూజారి పూలబోయిన రవితేజ అన్నారు సోమవారం నాడు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చాంబర్లో శ్రీ జ్వాలా లక్ష్మీనరసింహస్వామి స్వయంభు తిరుపతి కళ్యాణ మహోత్సవాలకు సంబంధించినకరపత్రాలువాల్పోస్టర్ను పిఓ చేత విడుదల చేయడం జరిగిందని అన్నారు కరకగూడెం మండలం బుద్ధారం గ్రామంలో వచ్చే మార్చి నెల మూడవ తారీకు నుండి ఎనిమిదో వ తారీకువరకుజరుగునని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో మహిళాచైతన్యశక్తికొంద్రు.సుధారాణి,ఏఈడబ్ల్యూసిఏజిల్లాఅధ్యక్షులువీసాల.కృష్ణయ్య,ఆదివాసియువ నాయకులుఇర్పా.శీను,తదితరులుపాల్గొన్నారు.

# మేము సైతం అంటూ ముందుకు వచ్చిన ఆటో డ్రైవర్స్ యూనియన్

**అక్షర కలం/భద్రాచలం**

లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలంఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంఈరోజుఅరవైవరోజుఈకార్యక్రమానికిగవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఆటో డ్రైవర్ యూనియన్ వారుసహృదయముతోస్పందించిరెండు వందల యాభై మందిపేదవాళ్లకు హాస్పటల్లోని పేషెంట్లకు వారి వద్ద ఉన్న సహాయాలకు ఇడ్లీ మరియు వడలు మంచి రుచికరమైన రెండు రకాల చట్నీలతో వారు స్వయంగా పాల్గొని అందించినారు ఈ యొక్క కార్యక్రమం భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐతిరుపతిరావుమరియుగవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణప్రారంభించారు తిరుపతి రావుమాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆటో డ్రైవర్స్ పరిస్థితి చాలా అగమ్య గోచరంగా ఉందదని రోజు మొత్తం కష్టపడితే వాళ్ళు ఆటో ఫైనాన్స్ కట్టుకొనివారికుటుంబఅవసరాలుతీర్చుకోవటమే కష్టతరమైన ఈరోజుల్లో వారుకష్టాల్లోఉన్నపేదవారికిఅన్నదానం చేయాలనుకో టమే చాలా అభినందనీయమని అన్నారు. డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, మాట్లాడుతూ ఆటో వర్కర్స్ యూనియన్ ని స్ఫూర్తిగా తీసుకొని పట్టణంలోని వివిధ సంఘాలు వివిధ స్వచ్ఛంద సంస్థలు లైన్స్ క్లబ్ వారికి సహకారం అందిస్తే యొక్క మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం దీర్ఘకాలంగా కొనసాగించటానికివారికిసులభమవుతుందనిఅభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు కట్టా సత్తి పాల్,అధ్యక్షులు సతీష్ కుమార్, కార్యదర్శి నరేష్ బాబు,ట్రెజరర్ మద్దుల మంగ బాబు,మరియు ఆటో డ్రైవర్ లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ప్రధాన కార్యదర్శి మోర్తాల సిద్ధారెడ్డి,లైన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ ట్రెజరర్ భరత్ కుమార్,మీల్స్ ఆన్ వీల్స్ టీం సభ్యులు జిందా, పవన్,నరసింహ చారి,మరియు ట్రాఫిక్ పోలీస్ వారు హాస్పటల్ సిబ్బందివారుతదితరులు పాల్గొన్నారు



# అక్రమ మద్యం మరియు గుట్కాల వ్యాపారంపై పోలీస్ శాఖ కఠిన చర్యలు



**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలం పట్టణంలో గవర్నమెంట్ హై స్కూల్ మరియు



ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణాల సమీపంలో మద్యం మరియు గుట్కాల అక్రమ విక్రయం విచ్చలవిడిగా కొనసాగుతున్న సంగతిస్థానికప్రజలనుఆందోళనలకు గురిచేస్తుంది పిల్లల భవిష్యత్తును నాశనం చేసే ఈ అక్రమ వ్యాపారంపై పోలీస్ శాఖకఠినచర్యలుప్రారంభించింది సోమవారం నాడు ఎస్ఐ స్వప్న అకస్మాత్తుగా పలు దుకాణాలలో తనిఖీలునిర్వహించారుఈతనిఖీలలో కొన్ని షాపుల్లో అక్రమంగా నిల్వ చేసినమద్యంబాటిళ్లుగుట్కాప్యాకెట్లు బయటపడ్డాయి వాటిని సీజ్ చేసి సంబంధిత వ్యక్తులను పోలీస్ స్టేషన్ కుతరలించారుఈసందర్భంగా ఎస్ఐ స్వప్న మాట్లాడుతూ ఇలా చాలాసార్లు మేము హెచ్చరించాము మీరు అమ్మ వద్దు అని చెప్పినా కూడా అమ్ముతూనే ఉన్నారు అని అన్నారు చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన శిక్షలు తప్పవు అనిఅన్నారుఇకపైప్రతిరోజుతనిఖీలు నిర్వహిస్తాం విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మద్యం గుట్కాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు పిల్లల భవిష్యత్తు కోసం ప్రజలు కూడాసహకరించాలని అక్రమ విక్రయాలపై సమాచారం అందించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది భద్రాచలం పట్టణంలో విద్యాసంస్థల చుట్టూ జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు మరియువిద్యావేత్తలు పోలలీస్ సిబ్బందికి సహకరించాలని ఎస్ ఐ స్వప్న ఈ సందర్భంగా తెలియజేశారు

# ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు లార్డ్ బేడెన్ పావెల్ జయంతి





**మందమర్రి/ చెన్నూరు ఫిబ్రవరి 23 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రిలోని సింగరేణి హైస్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు లార్డ్ బేడెన్ పావెల్ జయంతిని, ప్రపంచ ఆలోచనా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మందమర్రి ఏరియా ఎస్ఓ టు జీఎం జీ.ఎల్. ప్రసాద్, డివైపీఎం మహమ్మద్ ఆసిఫ్ లార్డ్ బేడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వమత సమ్మేళన ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి, స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఓ టు జీఎం జీ.ఎల్. ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 22న లార్డ్ బేడెన్ పావెల్ జయంతిని ప్రపంచ ఆలోచనా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సాహసమే ఊపిరిగా, సేవే పరమావధిగా మనందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దాం అనే సందేశాన్ని ఆయన ముందుకు తెచ్చారని గుర్తు చేశారు. పిల్లలలో అపారమైన శక్తి ఉందని గ్రహించిన బేడెన్ పావెల్, చిన్నతనం నుండే వారిలో దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ వంటి విలువలను పెంపొందించడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని విశ్వసించారని, అందుకే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమాన్ని స్థాపించారని ఆయన అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాతత్పరత వంటి లక్షణాలను అలవర్చుకోవడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం, స్కౌట్ మాస్టర్ శక్తికుమార్, గైడ్ మాస్టర్ కల్పలత, పాఠశాల ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ నెట్‌బాల్ పోటీలలో నారాయణపేట బాలుర జట్టు సిల్వర్ మెడల్ విజయం

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,23)**

స్థానిక మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో ఈ నెల 20 నుండి 23 వరకు నిర్వహించిన



రెండవ రాష్ట్రస్థాయి చీఫ్ మినిస్టర్ కప్ -- 2026 నెట్‌బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా బాలుర జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫైనల్‌లో పోటీ చేసి ప్రథమ రన్నరప్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది అని డీవైఎస్‌వో వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా అమేచూర్ నారాయణపేట నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. శెట్టి రమేష్, కార్యదర్శి డా. రామ్మోహన్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు రాజారామ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, కనకప్ప ,స్వప్న, మరియు ఇతర సభ్యులు జట్టు క్రీడాకారులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**పురుషుల జట్టు విజేత వనపర్తి, మహిళల జట్టు విజేత గద్వాల**

**విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి**



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,23)**

గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి కి క్రీడాకారులు ఎదగడానికి సీఎం కప్ క్రీడలు దోహదపడుతుంది. సీఎం కప్ రెండవ ఎడిషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు మక్తల్ పట్టణంలో ప్రశాంతంగా ముగిసాయి.గత శుక్రవారం ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో 33 జిల్లాల నుండి 66 టీంలు సుమారు 1200 మంది క్రీడాకారులు,కోచ్ లు,వారి సహాయకులు పాల్గొన్నారు.నేటి ముగింపు కార్యక్రమంలో మంత్రి డా.వాకిటి శ్రీహరి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా క్రీడశాఖ అధికారి శెట్టి వెంకటేష్ ను,పిడి విష్ణు,పి ఈ టి రాఘవేందర్ లను అభినందించారు ,మక్తల్ పట్టణంలో త్వరలో 25 కోట్లతో స్టేడియం పనులు ప్రారంభమవుతాయని అది పూర్తి అయితే ఇక్కడ జాతీయస్థాయి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. నేడు ఉదయం పురుషుల,మహిళల జట్ల ఫైనల్ మ్యాచ్ లు హోరాహోరీగా జరిగాయి.మహిళల విభాగంలో గద్వాల జట్టు వర్సెస్ రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 36-31 పాయింట్ల తేడాతో గద్వాల విజేతగా నిలిచింది,మూడవ స్తానం కోసం కరీంనగర్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 37-18 పోయింట్ల తేడాతో కరీంనగర్ మూడవ స్థానం కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో వనపర్తి జట్టు రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 39-16 పాయింట్ల తేడాతో వనపర్తి జట్టు విజయం సాధించి మొదటిస్థానం లో నిలిచింది. మూడవ స్థానం కోసం జరిగిన పోటీలో గద్వాల జట్టు వర్సెస్ మేడ్చల్ జట్ల మధ్య జరిగిన పోరులో 39-32 పోయింట్ల తేడాతో గద్వాల జట్టు మూడవ స్థానం కైవసం చేసుకుంది. విజేతలకు బహుమతులతో పాటు మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు ఒక లక్ష,రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 75 వేలు,మూడవ స్థానంలో నిలిచిన జట్టుకు 50వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి శెట్టి వెంకటేష్,జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస, వైస్ ఛైర్మన్ శైవి రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య,చంద్రకాంత్ గౌడ్,నీల గౌడ్,రహీం పటేల్,కట్ట సురేష్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని పిడి,పిఈటి లు నాయకులు, కార్యకర్తలు వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి భరణిపాడు నుంచి పర్వతాపురం ఆర్ అండ్ బీ రోడ్డు గుంతలతో అధ్వాన్నంగా ఉందని, భరణిపాడు కాలువ మీద ఉన్న వంతెన శిథిలావస్థలో ఉందని, వీటికి అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ ఆర్ అండ్ బీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం ఖానాపురం హవేలికి చెందిన ఎన్. నటరాజ్ తాను దివ్యాంగుడినని తనకు సొంత ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహపురం గ్రామస్తులు తమ గ్రామంలో సెల్ఫోన్ సిగ్నల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గ్రామ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా జియో టవర్ నిర్మించుటకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన ఎస్సీ కాలనీ వాసులు నిరుపయోగంగా ఉన్న ఎన్.ఎస్.పి. కెనాల్ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి



ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో స్మశానం జాగా కబ్జా

## కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు



సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోతోంది. సంగారెడ్డి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మల్కాపూర్ లో స్మశాన వాటికను కూడా కబ్జా చేశారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ లోని 101/2 సర్వే నెంబర్ లో ఉన్న 2 ఎకరాల స్మశాన వాటిక భూమిలో ప్రకాష్ గ్రూప్ వారు కబ్జా చేసి వెంచర్ కు రోడ్డు వేశారు. దీంతో ఎవరినైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించుకునే పరిస్థితులు లేకుండా పోయాయి.. గౌడ, పద్మ శాలి కులస్తులు నేరుగా స్మశాన వాటిక లోకి వెళ్లకుండా అడ్డుగా కాంపౌండ్ వాల్ నిర్మించి.. గేట్ పెట్టారని మల్కాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ అన్నారు.. స్మశాన వాటిక జాగా నుంచి రోడ్డు ఎందుకు వేశారని ప్రశ్నిస్తే... మీ దిక్కున్న చోట చెప్పుకొండని బెదిరింపులకు గురిచేస్తున్నారని . ఆందోళన వ్యక్తం చేసారు. కొండాపూర్ ఎమ్మార్వో అశోక్ కు ఫిర్యాదు చేశామని అయినా ఇంకా సర్వే చేయించలేదన్నారు . ఇదే విషయమై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారికి ఫిర్యాదు చేయగా.. విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు .మల్కాపూర్ గ్రామానికి చెందిన డంపింగ్ యార్డ్ కూడా కనిపించకుండా గోడ నిర్మించినా పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్ పట్టించుకోవడం లేదన్నారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.ముందుగా పతాకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులు పోలీస్ కమిషనర్ కార్యాలయం ఒక్కొక్కరిని ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో 15 బంగారు పతకాలు, 8 రజిత పతకాలు, 16 కాంస్య పతకం మొత్తం 39 పతకాలను కైవసం చేసుకోవడం అభినందనీయమని పోలీస్ కమిషనర్ అన్నారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్‌లో జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పతకాలను సాధించేందుకుగా ముమ్మరంగా సాధన చేయాలని, క్రీడల్లో రాణించే వారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పోలీస్ కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి,అడిషనల్ డీసీపీ విజయబాబు,ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐలు సురేష్, సాంబశివరావు, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలపై వెంటనే చర్యలు తీసుకోండి కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు



సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

చీ= ఇన్ఫ్రా అల్టిమస్ ఫేజ్-1అసోసియేషన్ సభ్యులు ఢ నివాసితులురామేశ్వరం బండ, ఇంద్రేశం మున్సిపాలిటీపటాన్‌చేరు పరిధిలోని 400 నివాస కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ఇటుక భట్టీ కార్యకలాపాలపై తక్షణ జోక్యం కోరుతూ కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు., రామేశ్వరం బండలోని చీ= ఇన్ఫ్రా అల్టిమస్ ఫేజ్-1 అసోసియేషన్ సభ్యులు మరియు నివాసితులైన నివాస సముదాయానికి సమీపంలో నిర్వహించబడుతున్న ఇటుక భట్టీపై మీ తక్షణ జోక్యం కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు.గత నాలుగు సంవత్సరాలుగా, తీవ్రమైన కాలుష్యం మరియు ఆరోగ్య సమస్యల కారణంగా ఈ ఇటుక భట్టీని తొలగించవలెనని లేదా కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని నిరంతరం విజ్ఞప్తులు చేస్తున్న అనేక వినతిపత్రాలు సమర్పించడంతో పాటు, ఆన్‌లైన్ ఫిర్యాదు వేదికల ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయబడ్డాయి. అయినప్పటికీ, పునరావృతంగా అనుసరణ చేసినప్పటికీ ఇప్పటివరకు ప్రభావవంతమైన చర్యలు తీసుకోబడలేదు; పరిస్థితి రోజురోజుకీ మరింత దిగజారుతోంది.మా లేఅవుట్‌లో సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్నారు. వీరిలో శిశువులు, పాఠశాలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఉన్నారు. సమస్య పరిష్కారం కాకపోయినపక్షంలో, సంబంధిత యూనిట్ తన ఉత్పత్తి కార్యకలాపాలను మరింత విస్తరించినట్లు తెలిసింది. దీని ఫలితంగా పొగ ఉద్గారాలు, బూడిద వ్యాప్తి, అధిక పరిమాణంలో సూక్ష్మ ధూళి కణాలు మా ఇళ్లలోకి ప్రవేశించి, మా దైనందిన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. నివాసితులు నిరంతర దగ్గు, శ్వాసకోశ ఇబ్బందులు, ఛాతిలో బిగుతు, కళ్ల మరియు గొంతు మంట, ఇళ్లలో నల్లటి బూడిద పేరుకుపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధుల ఆరోగ్యంపై దీర్ఘకాలిక కాలుష్య ప్రభావం తీవ్రమైనదని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాంద్ర జనాభా గల నివాస ప్రాంతానికి సమీపంలో ఇటుక భట్టీ కొనసాగడం వల్ల అన్ని కుటుంబాలలో తీవ్ర ఆందోళన నెలకొంది.అందువల్ల, సంబంధిత ప్రదేశంపై సమగ్ర తనిఖీ నిర్వహించి, ఆ యూనిట్‌కు ఉన్న అనుమతులను ధృవీకరించి, పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేసి, అవసరమైన సరిదిద్దే చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నామన్నారు. నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా వినతులు సమర్పిస్తున్న మేము, ప్రజా ఆరోగ్యం మరియు సమాజ హితార్థం దృష్ట్యా, సమయపాలనతో కూడిన స్పష్టమైన చర్యలు తీసుకొని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా వినమ్రంగా కోరుకుంటున్నాము. జిల్లా పరిపాలన ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటారని విశ్వసిస్తున్నామన్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో వార్షిక క్రీడా పోటీలను ప్రారంభించిన రష్మీ పెరుమాళ్ పోలీస్ కమిషనర్





అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 23:

స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రీడా పోటీలను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం క్రీడలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఇటీవల జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో సిద్దిపేట కమిషనరేట్ పోలీసులు అద్భుత ప్రతిభ కనబరిచిందని కమిషనర్ ప్రశంసించారు. ఈ పోటీల్లో మన సిద్దిపేట విభాగం:

03 బంగారు పతకాలు

02 వెండి పతకాలు

07 కాంస్య పతకాలు

మొత్తం 12 పతకాలను సాధించి కమిషనరేట్ కీర్తిని రాష్ట్ర స్థాయిలో చాటిన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నిరంతరం విధులతో ఒత్తిడికి గురయ్యే పోలీస్ సిబ్బందికి క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వల్ల తోటి సిబ్బందిలో స్ఫూర్తిని నింపుతాయని, మైదానంలో ఆడే శారీరక క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అధికారులు మరియు సిబ్బంది సమయాన్ని వృథా చేసే, ఆర్థికంగా నష్టపరిచే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆకర్షితులు కావద్దని, అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## రజకులపై దాడులను ఖండించండి “రేగళ్ల.మంగయ్య” రజక వృత్తి.దారుల సంఘం జిల్లా నేత ..



అక్షర కలం/ కారేపల్లి:

నాగర్ కర్నూల్ కుమ్మెరజాతర లోరెడ్డి కులానికి చెందినవారుమనరజక.సంఘానికి చెందిన మహిళా అని సూడకుండా తన. రెండు నెలల పసి పాపనుకాళ్ళతోతొక్కిచంపినారుఅది కాకుండా వాళ్ళ భర్తల్ని లంజకొడుకులుచాకలి ముండలు అని తిడుతూ విపరీతమైనదెబ్బలు కొట్టారు ఈ అగ్రకులహహంకారుల్నితరిమికొట్టాలిఅలాగే వీళ్ళనిఇంతవరకుఅరెస్ట్ చెయ్యలేదు అరెస్ట్ చేసివీరిని కఠినంగా శిక్షించాలి అని మేము డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమం లోమండల నాయకులు..దాసరి.వెంకటేశ్వర్లు. రేపాకులవీరబాబు, కనతాల.ఉపేందర్,బెల్లం తమ్ముడు కొండావేలాద్రి,యదారి వెం వెంకన్న రజక సంఘ నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పాయం.





అక్షర కలం/ పినపాక:

రామానుజగూడెం గ్రామానికి చెందిన బొల్ల భవాని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా వెళ్లి పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటిస్తూ పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా అర్హులైన పేద కుటుంబాలకు స్థిరమైన నివాసం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.లబ్ధిదారునికి త్వరితగతిన గృహం అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య,వాసం శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యాయవాది సూర్యం కుటుంబానికి ఆర్థిక చేయూత...

### న్యాయవాది సూర్యం సంతాప సభలో,దాతృత్వం చాటుకున్న మణుగూరు బార్ అసోసియే షన్ సభ్యులు.

అక్షర కలం/ పినపాక:

గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న రాజుపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది పగిడిపల్లి సూర్యం మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే.ఈనేపథ్యంలో మణుగూరు బార్ అసోసియేషన్ సభ్యులు అంతా కలిసి కోర్టు మీటింగ్ హాల్ ఆవరణలోసోమవారం సంతాప సభ నిర్వ హించారు.ఈ సందర్భంగా న్యాయవాది పగిడిపల్లి సూర్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.అలాగే బార్ అసోసియేషన్ సభ్యు లంతా కలిసి న్యాయవాది సూర్యం కుటుంబానికి ఒక లక్షా,వెయ్యి రూపాయల ఆర్థిక సహకారం అందించి,బార్ అసోసియేషన్ సభ్యులు దాతృత్వాన్ని చాటుకు న్నారు. అదే కాకుండామరికొద్ది రోజుల్లో మరికొంత నగదు ఆర్థిక సహకారం అందిస్తామని బాధిత కుటుంబానికి ధైర్యాన్ని కల్పించడంతో,స్థానికులు ప్రతి ఒక్కరు బార్ అసోసియేషన్ సభ్యుల కు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.కార్య క్రమంలో సీనియర్ న్యాయ వాదులు,జాడి చొక్కరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, రామకోటయ్య,రమణారెడ్డి, పోశం.భాస్కరరావు,వెంక ట్రావు,బద్దం శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రావు,నగేష్, విజయ్ కుమార్,చిర్ర రవి, మధు,తదితరులుపాల్గొన్నారు.



## జీపి కార్మికుల వేతనాలు చెల్లించాలని ఇల్లందు ఎంపిఓ కి ఐఎఫ్టియు వినతి.

అక్షర కలం / ఇల్లందు

గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమె చెల్లించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు అనుబంధ సంగం తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ నిత్యం గ్రామపంచాయతీలను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వేతనాలు చెల్లించకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్,మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు,జిల్లా నాయకులు రామండ్ల మోహన్ రావు,టి. సుమలత,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుంచి సాయి ప్రతాప్ సస్పెన్షన్

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్

**అక్షర కలం సిద్ధిపేట ఫిబ్రవరి 23:**

సిద్ధిపేట పట్టణంలో ఓ వివాహిత మహిళపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త సాయిప్రతాప్ దౌర్జన్యం చేసినట్లు వచ్చిన ఆరోపణలు కేసు నమోదు కావడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి సాయి ప్రతాప్ ను వెంటనే సస్పెండ్ చేస్తున్నాం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా ఉంది అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ క్రమశిక్షణ ఉల్లంఘించినందుకు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సూచన మేరకు పార్టీ నుండి సాయి ప్రతాప్ ను సస్పెండ్ చేశాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఊరుకోము అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరైనా సహించేది లేదు అని అన్నారు. గాయపడిన బాధితురాలికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది అని అన్నారు. అల్లరిమూకలు రౌడీలు ఎవరైనా సరే దౌర్జన్యాలు మహిళలపై అగత్యాలు గూండాగిరి చేసేవారిని కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని అన్నారు.

# నివాళులు అర్పించిన ,మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ;





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,23)**

మరికల్ మండల కేంద్రానికి చెందిన రాజకీయ నాయకులు,మరికల్ మస్త్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కీ" శే" పెంటమీది నారాయణ చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి,మంత్రివర్యులు మాట్లాడుతూ పెంట మీది నారాయణ రాజకీయ గుద్దుగురువు అని సుపరిచితం అని స్మరించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా కాంగ్రెస్ సినియర్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, కాటెకొండ ఆంజనేయులు, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. గోవర్ధన్,ఏర్గఢ్ పల్లి తిరుపతయ్య, పి రామకృష్ణ, అడిగోని శేఖర్, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# యాదవ ఐక్యమత్యాన్ని చాటి చెప్పిన పాలమాకుల

## శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం నా అదృష్టం

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 23:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో యాదవుల కుల బంధువుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ యాదవ స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. యాదవుల ఆరాధ్య దైవంగా కొలిచే కృష్ణుని ప్రతిష్టించడం యాదవుల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. నేను జూబ్లీహిల్స్ లో గెలవడానికి 40 సంవత్సరాలు కష్టపడ్డా శ్రీకృష్ణుని అవతారంలో రేవంత్ రెడ్డి నాకు ఈ అవకాశం ఇచ్చి నన్ను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారు. నాకోసం ఈ గ్రామం నుంచి యాదవ బిడ్డ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నా జీవితం యాదవ జాతి కోసమని మాట్లాడారు. గ్రామంలో యాదవులు ఏకతటిపై ఉండి మన యాదవ బిడ్డను సర్పంచ్ గా ఎన్నుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. యాదవ ప్రతి బిడ్డను చదివించి ఉన్నత స్థానాలకు చేర్చే బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని తెలియజేశారు. తన గెలుపు కోసం పాలమాకుల యువత కృషి చేశారని వారి వారి పేర్లు కొనియాడారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు నంగునూరు మండల్ ఉపాధ్యక్షుడు రంగు అశోక్ గౌడ్,ఆసర్ల రాజు, ఆసర్ల శీను,సాగర్, పోచయ్య,కృష్ణ, ఐలయ్య, రవి, సాయి మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





# సిగరెట్ ఊదేస్తున్నారు

### సిగరెట్లకు బానిసవుతున్న విద్యార్థులు, యువత

### వాడవాడలా స్మోకింగ్ జోన్లు

### పేరుకే కోప్టా చట్టం... అమలు మాత్రం శూన్యం

### విద్యా సంస్థలకు దగ్గరలో సిగరెట్ల అమ్మకాలు

### పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు

### ఆస్పత్రుల పాలవుతున్న యువత

### ఆందోళనలో విద్యార్థుల, యువత తల్లిదండ్రులు

### అధికారులు అరికట్టాలని విజ్ఞప్తి

సిగరెట్ తాగడం వల్ల అనారోగ్యబారిన పడతామని ఆరోగ్యనిపుణులు చెబుతున్నా కొందరు వ్యక్తులు దాని వ్యసనాన్ని మానుకోలేకపోతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో విద్యార్థులు సైతం సిగరెట్ కు అలవాటు పడడం ఒకింత ఆందోళన వ్యక్తమవుతుంది. చేగుంట మండల పరిధిలో గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాల పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కోప్టా చట్టం ప్రకారం స్కూల్ కు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని నిపుణులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





**కొల్చారం, ఫిబ్రవరి23( అక్షర కలం ):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం వివిధ గ్రామాల పాఠశాలలో ఏ బడి, గుడి, కాలేజీ, గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాలు, పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి, ఛాయ్ బంకులలో ఒకే దగ్గర కూర్చుని సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. పెద్దలు హెచ్చరించినా వినడం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్స్ చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా దిగజారింది. సిగరెట్ తాగడం వల్ల విద్యార్థి దశలోనే ఆరోగ్యం క్షీణించి ఏమి చేయలేని స్థితిలోకి వెళు తున్నారు.

**విద్యార్థుల్లో పెరుగుతున్న ధూమపానం :**

18 ఏళ్లు దాటిన యువకుల్లోనే ఎక్కువగా కనిపించిన సిగరెట్ అలవాటు ఇప్పుడు 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు స్టైల్ గా సినిమా హీరో లాగ రోడ్ల వెంబడి తాగడం ఈ మధ్య ఫ్యాషన్ గా మారింది. టీ దుకాణాలలో, గల్లీ కొట్టులలో ఒక్కో సిగరెట్ పీస్ గా అమ్మడంతో ఫ్రెండ్ తో ట్రై చేద్దాం అనే భావన ఇలా చిన్న చిన్న కారణాలే పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి. సిగరెట్ తాగుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. ఒకవైపు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నా, దీనిపై పట్టించుకునే అధికారులెవరూ కనిపించడం లేదు.

**పెరుగుతున్న క్యాన్సర్ కేసులు :**

రోజుకు 4, 5 సిగరెట్లు తాగేవారిలో 10 ఏళ్లకు పైగా అలవాటు కొనసాగిన వారిలో లంగ్ క్యాన్సర్ తో పాటు, త్రోట్ క్యాన్సర్, హార్ట్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు తెలుపుతున్నారు. ప్రభుత్వాసుపత్రులకు సైతం స్మోకింగ్ వల్ల వచ్చే కేసులు గత కొన్నేళ్లలో రెట్టింపయ్యాయని, చిన్న పిల్లలు పొగతాగడాన్ని అడ్డుకోకుంటే వారి భవిష్యత్ నాశనం అవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ధూమపానం చేసే వ్యక్తికి మాత్రమే కాకుండా అతని పక్కనున్న వారికి కూడా అనారోగ్యం క్యాన్సర్ బారిన పడే ప్రమాదం వెంటాడుతుంది. పిల్లల్లో ఆస్తమా, దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు పెరిగిపోవడానికి ఇదీ ప్రధాన కారణమని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**అధికారులు ఏం చేస్తున్నారు ? :**

పట్టణాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పే కోప్ట చట్టం పేరుకే ఉంది. సిగరెట్ అమ్మకానికి లైసెన్స్ లేదు. విద్యా సంస్థలకు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణికి 29 ఫిర్యాదులు



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,23)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 29 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం ;

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,23)**

రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి ( ఎస్సీఈఆర్టీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పప్పెట్రీ పోటీలలో నారాయణపేట జిల్లా ఉపాధ్యాయులు ప్రథమ స్థానం సాధించడం జిల్లాకు గొప్ప గౌరవకారణమని గౌరవనీయ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఘన విజయం సాధించిన శ్వేతా, ఎం పి పి ఎస్ కమ్సాన్‌పల్లి మరియు శ్రీమతి అంబిక, కుర్వవాడ ధన్వాడ, జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా తన చాంబర్‌కు పిలిపించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు చూపిన సృజనాత్మకత, అంకితభావం మరియు వినూత్న బోధనా పద్ధతులు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకువచ్చాయని ప్రశంసించారు. పప్పెట్రీ వంటి సృజనాత్మక విద్యా విధానాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తీకరణ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ఇలాంటి విజయాలు ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచి జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలో అమలవుతున్న యంగ్ ఓరేటర్స్ క్లబ్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆంగ్ల భాషా సామర్థ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు ధైర్యాన్ని పెంపొందిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి బలమైన పునాదిగా నిలుస్తాయని, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగితే నారాయణపేట జిల్లా విద్యారంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే ఈ విజయానికి మార్గనిర్దేశం చేసిన జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ) ని కూడా కలెక్టర్ అభినందిస్తూ, ఉపాధ్యాయులను ప్రోత్సహించే నాయకత్వం జిల్లాలో సృజనాత్మక విద్యా వాతావరణాన్ని ఏర్పరుస్తోందని కొనియాడారు. కలెక్టర్ తన సందేశంలో ఇలా పేర్కొన్నారు:"ఉపాధ్యాయులు వెలిగితే విద్యార్థి వెలుగుతాడు; విద్యార్థి వెలిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ విజయం నారాయణపేట జిల్లా విద్యా స్ఫూర్తికి ప్రతీక.



జిల్లాకు కీర్తి తీసుకువచ్చిన విజేత ఉపాధ్యాయులు మరియు వారిని మార్గనిర్దేశం చేసిన విద్యాశాఖాధికారికి జిల్లా పరిపాలన తరపున మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# వన్ హెల్త్ పైలెట్ ప్రాజెక్టు అమలుకు సంగారెడ్డి జిల్లా ఎంపిక

## వన్ హెల్త్ విధానంతో జూనోటిక్ వ్యాధులపై ముందస్తు నియంత్రణ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని ( ఎన్ సి డి సి ) మరియు ( యు ఎన్ డి పి ) సంయుక్తంగా వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్ ఫీల్డ్ అసెస్మెంట్ లో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లాను సందర్శించాయి. ఈ సందర్భంగా ఉదయం చీజణజ బృందం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు, ఎపిడెమియాలజిస్ట్, యు ఎన్ డి పి ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్ లక్ష్యాలు, అమలు విధానం, ఆయా శాఖల సమన్వయం పై చర్చించారు. తదనంతరం బృందం జిల్లా ప్రయోగశాల అయిన ౧-ఎబఎ ను సందర్శించి, ప్రస్తుత పరీక్షా సదుపాయాలు, డిజిటల్ రిపోర్టింగ్ వ్యవస్థలు, వ్యాధి నిర్ధారణ సామర్థ్యాన్ని పరిశీలించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి సూపరింటెండెంట్, ప్రొఫెసర్‌లతో సమావేశమై జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల నిర్ధారణ, నివారణ చర్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వెటర్నరీ ఓ పశుసంవర్ధక శాఖ, అటవీ/వన్యప్రాణి శాఖ, వ్యవసాయ, పంచాయతీరాజ్ , మున్సిపల్ , ౨ాజు౯ా, విపత్తు నిర్వహణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఆహార భద్రత తదితర శాఖల ప్రతినిధులు, ఇక్రిసాట్ (×జ=×యూూ) ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. పిమ్మట మంజీరా వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. వివిధ శాఖలలో ప్రస్తుతం అమలులో ఉన్న డిజిటల్ వ్యవస్థలను అధ్యయనం చేయడం, ఆసుపత్రులు మరియు ప్రయోగశాలల సామర్థ్యాన్ని అంచనా వేయడం, వన్ హెల్త్ ప్రాజెక్ట్ సమర్థవంతమైన అమలుకు అవసరమైన మౌలికవసతులు,సదుపాయాలు, సమన్వయ వ్యవస్థలను పరిశీలించడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. జిల్లాలో వన్ హెల్త్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను ముందస్తుగా గుర్తించి నియంత్రించడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. వసంతరావు (ణవీడనూ), డా. అతుల్ ఆనంద్ (కన్సల్టెంట్, వన్ హెల్త్ -- ఖచీణూ), డా. సంజీవ్ సైని (సర్వైలెన్స్ -- చీజణజ), డా. వెట్రివేల్ (కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్), డా. సయన్ రాయ్, డా. కార్డిలియా (ఎపిడెమియాలజిస్ట్), ప్రోగ్రాం ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సీఎం కప్ నెట్‌బాల్ పోటీలలో నారాయణపేట బాలుర జట్టు సిల్వర్ మెడల్ విజయం ;




(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,23)

స్థానిక మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో ఈ నెల 20 నుండి 23 వరకు నిర్వహించిన రెండవ రాష్ట్రస్థాయి చీఫ్ మినిస్టర్ కప్ -- 2026 నెట్‌బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా బాలుర జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫైనల్‌లో పోటీ చేసి ప్రథమ రన్నరప్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది అని డీవైఎస్‌వో వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా అమేచూర్ నారాయణపేట నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. శెట్టి రమేష్, కార్యదర్శి డా. రామ్మోహన్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు రాజారామ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, కనకప్ప, స్వప్న ,మరియు ఇతర సభ్యులు జట్టు క్రీడాకారులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# బూటకపు అరెస్టును ఖండిస్తూ, మరికల్ తెలంగాణ కూడలిలో బిజెపి నల్ల బ్యాడ్జిలతో ధర్నా;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,23)

పురపాలక ఎన్నికల్లో బిజెపి విజయాలను నమోదు చేసుకున్నందుకు ఓర్వలేక కామారెడ్డి ఎమ్మెల్యే ఇంటిపై దాడులు చేసిన రేవంత్ రెడ్డి గుండాల దాడిని వ్యతిరేకిస్తూ పరామర్శించడానికి వెళ్లిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని అరెస్టు చేయడం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రాక్షస పాలనకు అద్దం పడుతుందని ఇది ఎంతో కాలం సాగదని దీనికి అంతం మొందిచాలని ఉంటుందని వచ్చే స్థానిక ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో కూడా దీనికి మూల్యం చెల్లించుకోవాల్సిందే, అని కాంగ్రెస్ పార్టీ హెచ్చరించారు .ఇప్పటికైనా ప్రజాస్వామ్య మార్గంలో ప్రయాణిస్తే తప్ప కాంగ్రెస్ కు పుట్టకథలు ఉండవని రేవంత్ రెడ్డి తన పద్ధతిని మార్చుకొని ప్రజాస్వామ్య పాలనకు అనుగుణంగా తన పాలన మార్చుకుంటే తప్ప కాంగ్రెస్ కు భవిష్యత్తు ఉండదని హెచ్చరిస్తున్నారు .భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్టును ఖండిస్తూ ఇప్పటికే ఆ పేరు మీద అరెస్టు చేసిన బిజెపి కార్యకర్తలను విడుదల చేసి కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు చట్టాల పై అవగాహన కల్గి ఉండాలి: షి టీమ్ పోలీసులు

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,23)

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల రక్షణ, చదువుపై శ్రద్ధ, ఉద్యోగ అవకాశాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు, సెల్ ఫోన్ మరియు సోషల్ మీడియా దుష్ప్రభావాలు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తత వంటి పలు కీలక అంశాలపై వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మరియు చేనప్ప జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకొని చదువులో శ్రద్ధ పెట్టాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు విద్యను ఆయుధంగా తీసుకుని స్వయం సమృద్ధి సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు విద్యా మరియు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి చట్ట విరుద్ధ చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని, ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. గుడ్ టచ్--బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని తెలిపారు. అలాగే సోషల్ మీడియా




మరియు సెల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అప్రమత్తత అవసరమని చెప్పారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల మాటలకు లోనుకాకుండా, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పటికీ వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు షి టీమ్ పోలీసులు కవిత పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం అస్సలు సహించం

## వేగవంతమైన న్యాయమే పోలీసుల లక్ష్యం ఎస్పీ డి. జానకి

మహబూబ్ నగర్. ఫిబ్రవరి 23. అక్షర కలం :








జిల్లా ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రథమ బాధ్యత అని జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన ఫిర్యాదుల దినోత్సవంలో భాగంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను ఆమె స్వయంగా కలుసుకుని వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా మొత్తం 19 ఫిర్యాదులు అందగా, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా పరిగణించి సంబంధిత అధికారులకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని ముఖ్యమైన అంశాలపై ఎస్పీ స్వయంగా అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం చేయాలని స్పష్టం చేశారు. ప్రజలు పోలీస్ శాఖపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం సహించబోమని గట్టిగా హెచ్చరించారు. ప్రతి ఫిర్యాదుదారునికి గౌరవప్రదంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, బాధ్యతాయుత వైఖరి పాటించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలకు సమయానికి స్పందించడం ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసం మరింత బలపడుతుందని, ఫిర్యాదుదారులకు ప్రాధాన్యత ఇవ్వడం తమ విధి మాత్రమే కాకుండా నైతిక బాధ్యత కూడా అని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత కట్టుదిట్టం చేసి ప్రజలకు న్యాయం అందించే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పట్ల సత్వరమే పరిష్కారం. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అక్షర కలం వనపర్తి :

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి

అక్షర కలం వనపర్తి :

వనపర్తి మార్కెట్ యార్డులో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పెబ్బేరు మండలం జనంపల్లి గ్రామానికి చెందిన పరశురాం ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి మార్చురిలో ఉన్న మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నల్లచెరువు కట్ట దగ్గర ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని వనపర్తి జిల్లా ఆస్పత్రికి తీసుకురాగా చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడు పరుశురాంకు భార్య శారద ఇద్దరు కుమారులు ఉన్నట్లు వారు తెలిపారు బాధిత కుటుంబానికి ప్రభుత్వపరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందేలా చూస్తారని ఎమ్మెల్యే వారికి ధైర్యం చెప్పారు కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుంది

### సబ్బండా వర్గాలమేలు కాంగ్రెస్ తోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లయ్యపల్లీ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 23:

సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం ఎల్లయ్యపల్లీ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ ఉప సర్పంచ్ మీసం మౌనిక రాజు యాదవ్,బి ఆర్ స్ నాయకులు కాసారం రాజిరెడ్డి,చెల్కలపల్లి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లం శ్రీనివాస్ రెడ్డి,ఈ రోజు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా మీసం మహేందర్ తో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ హరికృష్ణ మాట్లాడుతూ ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి చొరవతో పేద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.మరియు గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టత కోసం



పనిచేస్తు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు సంద బోయిన పరుశరాములు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,అల్లీపూర్ ఉప సర్పంచ్ కోలన్ పాక శ్రీనివాస్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్,చౌడారం గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిపర్తి చందు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు నముండ్ల వినోద్, వడ్లురి అశోక్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955